TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 113 ISSUE NO : 113 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | సోమవారం, సెప్టెంబర్ 29 2025 Monday,September,29,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,

నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన

వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

### - ముగ్గురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్,సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తుపాకులు గర్జించాయి. చింద్‌ఖేడ్ అటవీ ప్రాంతంలో తూటాల వర్షం కురిసింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు సంభవించాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురుకాల్పులు కాంకేర్ ఎస్పీ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగింది. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.





## నష్టపోనివ్వం..

# కష్టపడనివ్వం..

**మూసీనది పునరుజ్జీవానికి సహకరించండి**

**మహానగర మాయగాళ్ల మాటలు నమ్మకండి : పరివాహక ప్రాంత పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మూసీనది పరివా హక ప్రాంత పేద ప్రజలను నష్టపోనీవ్వం.. కష్టపడనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మూసీనది అంటే ముగ్గురు అన్నట్టుగా తయారైం దని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ నది పునరుజ్జీవనానికి పేదలు సహకరించాలని కోరారు. మహానగరంలో మిగతా2లో...



## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

### - 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ ' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని అన్నారు.దేశ స్వయంసమృద్ధి కోసం స్వదేశీ తయారీ మిగతా2లో...

## పాక్‌తో ఉత్కంఠ పోరు..

## ఆసియా కప్

# భారత్ సొంతం



2లో

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు..

# నల్లమల నక్క

**తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నాడు**

**హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులతో బుద్ధి చెప్పాలి**

**కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

**రేవంత్‌రెడ్డి పుట్టిన గడ్డం నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం అచ్చంపేట జన గర్జనలో కెటిఆర్ వ్యాఖ్యలు**



**అచ్చంపేట సెప్టెంబర్ 28:** తెలంగాణలో ఉన్న ది బిజెపి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని.. నల్లమల్ల పులినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తుతో కృష్ణా నీళ్లను పాలమూరుకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తుంది. దాన్ని అడ్డుకునే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నిం చారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అ చ్చంపే ట జనగర్జన బహిరంగ సభ నిర్వహించారు. మిగతా2లో...

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్‌కు పరామర్శ !



**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చారు. గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మిగతా2లో...




## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 28:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం మిగతా2లో...

## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..



**హెచ్చరించిన వాతావరణశాఖ..**

**హైదరాబాద్,సెప్టెంబర్ 28:** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6కిలోమీటర్ల వరకు విస్తరించి నైరుతి వైపునకు ఎత్తుకు వంగి ఉందని.. ఇది రాబోయే 24గంటల్లో బలహీనపడు తుందని తెలిపింది. ఆదివారం నుంచి మంగళవారం మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా పశ్చిమం వైపు కదులుతూ అక్టోబర్ ఒకటి నాటికి గుజరాత్ తీరం వెంబడి ఈశాన్య అరేబియా సముద్రం మిగతా2లో...

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి..

### - అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని మిగతా2లో...

# తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

**విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హైకోర్టులో పిటిషన్**

**మృతుల కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పున సాయం**

**పోలీసుల నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ**



**చెన్నైసెప్టెంబర్ 28:** ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఆదివారం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. కరూర్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో తొక్కిసలాట దుర్ఘటనపై దర్యాప్తు చేయాలని సీబీఐ లేదా సిట్‌ను ఆదేశించాలని కోరింది. జస్టిస్ దండపాణి సమక్షంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ దుర్ఘటనలో 40 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. సోమవారం తమ పిటిషన్‌పై విచారణ జరుగుతుందని టీవీకే నేతలు చెప్పారు. **మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు** తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు విజయ్ ఆదివారం ప్రకటించారు. "మీరు అనుభవిస్తున్న నష్టానికి ఇది పెద్ద మొత్తం కాదు. మీకు జరిగిన నష్టాన్ని మరొకదానితో పూడ్చలేమని నాకు తెలుసు. ఈ సమయంలో మీ పక్కన ఉంటూ, మీ విచారాన్ని పంచుకోవడం నా కర్తవ్యం" అని ఎక్స్ పోస్ట్‌లో విజయ్ తెలిపారు. గాయపడినవారు సత్వరం కోలుకోవాలని ఆకాంక్షించారు. **నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ** కరూర్ బహిరంగ సభ నిర్వహణ కోసం విధించిన కొన్ని నిబంధనలను ఆ పార్టీ ఉల్లంఘించిందని ఏడీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదం చెప్పారు. తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాళ్లు విసరడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు టీవీకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. సభాస్థలిని వేరొక చోటుకు మార్చుకోవాలని తాము చెప్పామని, అందుకు టీవీకే పార్టీ నేతలు అంగీకరించలేదని తెలిపారు.

మిగతా2లో...

## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఆలిండియా రేడియోలో మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు.మహాత్మాగాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించారని ప్రధాని తెలిపారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏండ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్నారు.

## పాక్‌తో ఉత్కంఠ పోరు.. ఆసియా కప్ భారత్ సొంతం

ఉత్కంఠ భరితంగా సాగిన ఆసియా కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దుబాయ్ స్టేడియం వేదికగా పాక్‌తో జరిగిన తుది పోరులో విజేతగా నిలిచింది. పాక్ నిర్దేశించిన 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని (19.1 ఓవర్లకు ఆలౌట్) ఐదు వికెట్‌ల తేడాతో భారత్ దిగ్విజయంగా ఛేదించింది. మొదట్లోనే అభిషేక్ శర్మ, సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్‌ను కోల్పోయి చిక్కుల్లో పడిన భారత్‌ను విజయ తీరాలకు చేర్చడంలో తిలక్ వర్మ కీలకంగా వ్యవహరించాడు. 53 బంతుల్లో 69 పరుగులు చేసి మర్చిపోలేని విజయాన్ని అందించాడు. తిలక్‌తో కలిసి సంజూ శాంసన్ (24), దూబే (33) కీలక భాగస్వామ్యాల్ని నెలకొల్పారు. సరైన సమయంలో దూబే బౌండరీలు సాధించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పాక్ బౌలర్‌లలో ఫహీమ్ అష్రాఫ్ మూడు వికెట్లు, అబ్రార్ అహ్మద్, షహీన్ అఫ్రీదీ చెరో వికెట్ తీశారుమొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్ 146 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా (57), ఫకార్ జమాన్(46) రాణించారు. మొదట్లో పటిష్ఠ స్థితిలో కనిపించిన పాక్ మిడిల్ ఓవర్స్‌లో భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేక కేవలం 146 పరుగులకే చతికిల పడింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఓటమికి చేరువైంది. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ ఏకంగా 4 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించాడు. పాక్ జట్టులో ఫర్హాన్, ఫకార్, సైమ్ (14) మాత్రమే రెండంకెల పరుగులు చేయగలిగారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్‌కు పరామర్శ !

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పవన్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నట్లు ఐదు రోజుల క్రితం ఏపీ డిప్యూటీ సీఎం కార్యాల యం ప్రకటన విడుదల చేసింది.

## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

నాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారుఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), దంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది.

## తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కరూర్‌లో పర్యటించారు. టీవీకే బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడినవారిని పరామర్శించారు. తమిళనాడు చరిత్రలో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంత ఎక్కువ మంది ఎన్నడూ మరణించలేదన్నారు. ఇటువంటి విషాదం ఎన్నడూ జరగకూడదన్నారు. ప్రస్తుతం ఐసీయూలో 51 మంది చికిత్స పొందుతున్నారు.

## గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మన జనప్రగతి సెప్టెంబర్ 28:** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యా యి. తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

(మొదటి పేజీ తరువాయి)

మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సెప్టెంబర్ 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో అక్టోబర్ ఒకటిన ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు.దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న

# నష్టపోనివ్వం.. కష్టపడనివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

మహా మాయగాళ్లు ఉంటారనీ, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మాయమాటలు చెప్పి ప్రభుత్వ భూములను అగ్గువ, సగ్గువకు అమ్మితే కొనవద్దని సూచించారు. పేదలకు ఎలా మేలు చేయాలో సూచించాలని కోరారు. హైదరాబాద్ అంబర్‌పేటలో పునరుద్ధరించిన బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం చెరువులో బతుకమ్మలు వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వాములను చేసినప్పుడే బతుకమ్మ పండుగకు నిండుదనం వస్తుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు తన జీవితాశయంగా ఈ కుంట విముక్తి కోసం పోరాడారని గుర్తు చేశారు.హైడ్రా ఏర్పాటు చేసినప్పుడు కొంతమందికి అర్థం కాలేదనీ, మరికొంత మందికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునేందుకే ప్రయత్నం చేశారని విమర్శించారు. హైడ్రా ఏర్పాటు చేస్తే చాలా మంది తమ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఒడిదుడుకులు వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ రెండు సెంటీమీటర్ల వర్షాన్ని తట్టుకునేందుకు మాత్రమే ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. వర్షం వస్తే గంటలో మూసీ పరివాహక కాలనీలు జలమయ మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా ఈ నగరాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు జీవధారగా ఉన్న మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను విడిపించడం, నాలా లను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమని పునరుద్ఘాటించారు.రాజకీయాలకుతీతంగా మూసీ పునరుజ్జీవా నికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. 'కొంత మందికి పేదరికం ఎక్స్‌కర్షన్ లాంటిది. కానీ తమకు అలా కాదు. పేదరికం విలువ ఏమిటో నాకు తెలుసు' అని సీఎం వివరించారు. అంబర పేట మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు పునరావాసం కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంటకు వి.హన్మంతరావు పేరు పెట్టాలనే స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచనమేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాడు హన్మంతరావు సూచన మేరకే ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చామని గుర్తుచేశారు. ఆయన గౌరవానికి భంగం కలగకుండా సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తామని సీఎం చెప్పారు.**ఇదొక అద్భుతం ఘట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్** బతుకమ్మ కుంట పునరుజ్జీవం వంటి అద్భుతం ఘట్టంలో హైడ్రా భాగస్వామికావడం సంతోషకరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. గతంలో బతుకమ్మ కుంట కబ్జాకు గురై మాయమైందన్నారు. కంపచెట్లు, బీర్ల బాటిల్, చెత్త, చెదారంతో నిండిపోయిందని చెప్పారు. ఇక్కడికి రావాలంటే మాస్కులు పెట్టుకుని వచ్చే పరిస్థితులు ఉండేవన్నారు. బతుకమ్మ కుంట మొత్తం 16 ఎకరాల విస్తర్ణంలో ఉండేదనీ, ప్రస్తుతం ఐదెకరాల్లో మాత్రమే చెరువు పునర్జీవం పోసుకుందని వివరించారు. మిగతా భూమిలో పేదలు ఇండ్లు కట్టుకున్నారనీ, సీఎం ఆదేశాలమేరకు హైడ్రా పేదల జోలికి పోలేదని చెప్పారు.హైదరాబాద్‌లో రూ.50వేల కోట్ల విలువైన 900 ఎకరాల భూములను హైడ్రా రక్షించిందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి ఉన్నతాధికారు లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ప్రజా గాయకులు విమలక్క, కనకవ్వ పాటలు పాడి అలరించారు. హైడ్రా రూపొందించిన ప్రత్యేక పాటను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల నక్క

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు కేటీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి రోజుకు మాట మాట్లాడుతున్నారు. ఒక రోజు పేద రైతు కుటుంబానికి చెం దిన వ్యక్తి సీఎం అయితే కేసీఆర్‌కు నచ్చడం లేదని.. మరోసారి మా తాత పోలీస్ పటేల్, మాది చాలా పెద్ద కుటుంబమని చెప్తున్నాడు. ఆయన చూస్తే అతనిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అనిపిస్తుంది. పొద్దున రాము, సాయంత్రం రేమో.. ఇలా ఒక్కరోజులో రెండు విధాలుగా వ్యవహరిస్తున్నాడు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన అచ్చంపేట గడ్డ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని నమ్మకం ఉందనీ ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదిపై రూ. 70 వేల కోట్లు ఖర్చు చేసి ఎత్తు పెంచి.. కృష్ణా జలాలను కిందికి రా కుండా కుట్ర చేస్తుంది. దీనివలన పాలమూరు, నల్గొండకు నీళ్లు రాకుండా అడ్డుకుంటే సీఎం ఏం చేస్తున్నాడని నిలదీశారు.ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన హామీల బకాయి గురించి. కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంచబోతున్నామని తెలిపారు. కేవలం మహాలక్ష్మి పథక కింద ఒక్కో ఆడబిడ్డకు రూ. 55 వేల బకాయి ఉందన్నారు. రైతుబంధు కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లప్పు డు.. రేవంత్ రెడ్డి ఉంటే ఓట్లు పడుతుందని ఆరోపించారు. ఢిల్లీలోని కేంద్ర ప్రభు త్వం తనకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా దొంగలా చూస్తున్నాడని రేవంత్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నా డు. దొంగను దొంగలను చూస్తారు. ఓటుకు నో టు కేసులో రూ.50 లక్షలతో దొరికిన దొంగను దొంగలా చూడకుండా మరి ఎలా చూస్తారు. చెప్పులు ఎత్తుకుపోతాడని ఢిల్లీలో అపాయింట్మెంట్ ఇవ్వడం లేదమోనని చమత్కరించారు.

# డిసెంబర్‌లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం

### స్కిల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం

### సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన


**హైదరాబాద్ సెప్టెంబర్ 28:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతున్న ఫ్యూచర్ సి టీ చరిత్రలో ప్రత్యేక స్థానం సం పా దించుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఫ్యూచర్ సిటీకి కేంద్ర బిం దువుగా నిలిచే డెవలప్మెంట్ భవ నంను డిసెంబర్ లోగా పూర్తి చేస్తా మని, అదే సందర్భంలో స్కిల్ యూ నివర్సిటీని సైతం పూర్తి చేస్తామని సీఎం కీలక ప్రకటన చేశారు. డెవల ప్మెంట్ భవనం పూర్తి కాగానే అ ప్పు డు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపా లు నిర్వహిస్తామని చెప్పారు. ప్ర పంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబ డులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యా లయంలోనే కూర్చుని మాట్లాడు తానని తెలిపారు. ఆనాటి రాజ్యం అవస రాలకు దక్షిణ మూసి అనువైన ప్రాంతంగా గుర్తిం చి 436 సంవత్సరాల క్రితం సుసం పన్నమైన, ప్రపంచ పటంలో స్థానం దక్కించుకున్న హైదరాబాద్ నగరం రూపుదిద్దుకుంది అన్నారు.ఈ నగర నిర్మాణ సమయంలో కు లీకుతుబ్షా దేవుని ప్రార్థిస్తూ దేవా న దులన్నిటిని చేపలతో నింపినట్టు నా నగరాన్ని జనాభాతో నింపండి అని ప్రార్థించాడని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కులి కుతు బ్ షా హై దరాబాద్ నగరాన్ని ఎలా



నిలబెట్టా రో.. ఫ్యూచర్ సిటీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ఈరోజు శంకుస్థాపన చేస్తూ పిలుపునిచ్చిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ టెక్నాలజీ తో కూడిన అనేక కా ర్యక్రమా లతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది ఆశీర్వదించమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానంతో అంతా కదిలి వచ్చాం అన్నారు. వారి ఆహ్వానంతో కులీ కుతుబ్ షా నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు.ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు ప్ర పం చానికే తలమానికం కాబోతోంది, ఈ సిటీ ద్వారా ఈ పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య, విద్యా సంస్థలు రా బోతున్నాయి అన్నారు. పనుల కో సం దేశ, విదేశాల్లో తిరిగి మంచి శాంతి భద్రతలతో స్థిర నివాసం ఎ క్కడ అంటే ఫ్యూచర్ సిటీ అని చె ప్పుకునే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉంది అన్నారు. గొప్ప సంకల్ప బ లంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మొదలు పెట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణ కా ర్యక్రమం త్వరితగతిన పూర్తి కావాలని ఆ దేవుని కోరుకుంటున్న ట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సిటీ నిర్మాణంలో ఈ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని, చరిత్రలో నిలిచిపోయే నగరం దేశానికే కాదు ప్రపంచానికే తలమానికం అన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూదిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా ప్రపంచంలోని ఇతర నగ రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుంద న్నారు. రాబోయే రోజుల్లో ప్రణా ళి కాబద్ధమైన నగరం అంటే 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం యావత్తు ఆయన మాటల్లోనే..'లివ్ - లెర్న్ -వర్క్ - ప్లే' అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశా లలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చో ట ఉండేలా అంతర్జా తీయ ప్రమా ణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చే యబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ.ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావ రణానికి ఎలాంటి హాని జరగదు.రేపటి తరాల కోసం, తెలంగాణ కో సం చిత్తశుద్ధితో నిరంత రం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వ ంతో కలిసి నడవా లని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. మమ్మల్ని ఆశీర్వది ంచాలని కో రుతున్నా. 'భారత్ ఫ్యూ చర్ సిటీ' నిర్మా ణంలో పాలు పంచుకుని... రాష్ట్రాభి వృద్ధిలో భాగస్వా మ్యం కావాలని ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు.

# విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించాం: చంద్రబాబు

**అమరావతి: సెప్టెంబర్ 28:**పార్టీ కార్యకర్తలైనా.. నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు అని అన్నారు. టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతో సిఎం టెలికాన్ఫరెన్స్ జరిపారు. సిఎంతో టెలీకాన్ఫరెన్స్ లో గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11మంది వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని, వైసిపి ఎమ్మెల్సిలు సభకు రావడం ఇదేం ద్వంద వైఖరి అని విమర్శించారు.



## తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నభోయిన వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం




**చర్ల, సెప్టెంబర్ 28,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నభోయిన వెంకటేశ్వర్లును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎవరికీ పదవులు శాస్వతం కాదని, కానీ ఉన్నంతకాలం యూనియన్ కోసం చేసిన కృషి జీవితాంతం అందరికి గుర్తుండిపోవాలని, పదికాలాలు గుర్తుండే విధంగా పనిచేసినప్పుడే తీసుకున్న పదవి సార్థకం అవుతుందన్నారు. సభ్యులకు ఏ సమస్య వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలని, సమస్య పరిస్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిజేఎంయూ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మరియు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ విధి విధానాలు ప్రతి సభ్యునికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలు, సభ్యులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి అభిప్రాయాలు, సమస్యలను రాష్ట్ర కమిటీ వరకు చేరవేయడం తమ ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి మరింతగా మాట్లాడుతూ, అందరూ చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, యూనియన్ సభ్యుల ప్రతి సమస్య కూడా రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.యూనియన్ భలోపేతమే తన ప్రధాన కర్తవ్యమని,రాష్ట్ర కమిటీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

## షహీద్ భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి.వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు వాకిటి శివకుమార్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**షహీద్ భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శమని వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు వాకిటి శివకుమార్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లు మన దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృప్రాయంగా అర్పించిన యువ కిశోరాలని కొనియాడారు నేటి యువతకు భగత్ సింగ్ ఆయన సహజరుల జీవితం నిరంతరం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. ఆయన కోరుకున్న నిజమైన సమాజం రావాలంటే యువత పరులు కోసం పనిచేయాలని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని యువతకు పిలుపునిచ్చారు.నేటి సమాజంలో యువత పెడదారిన పడుతున్న వాళ్ళందరిని సక్రమమైన మార్గంలో పెట్టడానికి,సమాజం కోసం పనిచేయడానికి వివేకానంద యువజన సంఘం ప్రయత్నం చేస్తూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్,ఎన్.తిరుపతి,కుక్కలి వెంకటప్ప,సి.అశోక్ కుమార్, గోవింద్ రాజ్,ఎన్.రాఘవేందర్, తులసిదాస్,చీర్ల చంద్రప్ప,సి రమేష్,సప్పటి ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

### ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించిన దుర్గామాత అన్నదాన కార్యక్రమంను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ .ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దసరా నవరాత్రి మహోత్సవాలు మన భారతీయ సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి.భక్తి, శ్రద్ధలతో నిర్వహించే అన్నదానం మహాదానంగా.పరిగణించబడుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ పేద, ధనిక తేడా లేకుండా కలిసి భగవంతుని పూజించడం, ఆహారాన్ని పంచుకోవడం ద్వారా సౌహార్ధం, సోదరభావం పెరుగుతాయి" అని పేర్కొన్నారు.ప్రతి ఏడాది దసరా సందర్భంగా జరుగుతున్న ఈ దుర్గామాత అన్నదాన కార్యక్రమం మరిపెడ మండల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.ప్రజల భాగస్వామ్యంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని పలువురు సామాజిక సేవకులు స్వచ్ఛందంగా సేవలందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

## తల్లోజు ఆచారి సమక్షంలో ఘనంగా బిజెపి యువ నాయకుడు ఎండి ఆరీఫ్ జన్మదిన వేడుకలు



**నమస్తే భారత్ సెప్టెంబర్ 28 తలకొండ పల్లి** :తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఎం.డి. ఆరీఫ్ జన్మదిన సందర్భంగా.. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి ఆరీఫ్ తో కేక్ కట్ చేయించి, శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తలకొండ పల్లి మండల కేంద్రం తో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో ఆరీఫ్ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శేఖర్ రెడ్డి. సుదర్శన్ ముదిరాజు.కల్వకోలు యాదగిరి. శివ. కుద్బుధిన్. చోటు.రవి రాథోడ్. తదితరులు పాల్గొన్నారు

# జనసంద్రంతో దద్దరిల్లిన ఆదివాసీల ధర్మయుద్ధం కార్యక్రమం







**చర్ల, సెప్టెంబర్ 28,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**జాతి హక్కుల కోసం గళమెత్తిన గిరిజనులు భద్రాచలం పట్టణంలో ఆదివారం నాడు ఒక చారిత్రక సంఘటనకు వేదికైంది. "లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి" అనే డిమాండ్‌తో ఆదివాసీ జేఏసీ పిలుపునిచ్చిన "చలో భద్రాచలం %-% ధర్మయుద్ధం" కార్యక్రమం ఆదివాసీ శ్రేణుల విపరీత హాజరుతో అంచనాలను మించిపోయింది. ఏజెన్సీ ప్రాంతాల నుండి వేల మంది గిరిజనులు ఒక్కటై నినాదాలతో పట్టణ బ్రిడ్జి నుండి కాలేజీ గ్రౌండ్ వరకు కదంతొక్కగా, ఈ ప్రాంతం గిరిజనుల నినాదాలతో మారుమ్రోగింది. గోదావరి నది బ్రిడ్జి దగ్గర నుండి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు సాగిన భారీ ర్యాలీ గిరిజన ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.సంప్రదాయ సంగీత వాయిద్యాలతో, నినాదాలతో ఊరంతా నిండిపోయిన వాతావరణం, గిరిజన ఉద్యమ చరిత్రలో మరో మైలురాయిగా అయినదని తెలియజేసారు. మహిళలు,యువకులు, వృద్ధులు మరచిపోలేని ఉత్సాహంతో పాల్గొనడం ఈ ఉద్యమానికి ప్రత్యేక రంగు అద్దింది. నాయకుల గర్జన – హక్కుల సాధనపైనే దృష్టి కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో గిరిజన సంఘాల నాయకులు ఉధృత ప్రసంగాలు చేశారు. తమ హక్కులు కాపాడుకోవడమే ధర్మయుద్ధమని, చరిత్ర సాక్షిగా పోరాడతామని ఘోషించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించకపోతే పోరాటం మరింత ఉధృతం చేయక తప్పదని హెచ్చరించారు. వీరు గిరిజనుల విద్య, ఉపాధి, అభివృద్ధి అవకాశాలను రక్షించుకోవడం కోసం ఏకమై కదిలారని స్పష్టం చేశారు. పోలీసు బందోబస్తు – భారీ జనసంద్రం దృష్ట్యా ముందస్తుగానే పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రత్యేక సిబ్బంది నియమించడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా భద్రతా వలయంలో కప్పబడ్డట్టైంది. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చరిత్రాత్మక పిలుపుగా నిలిచిన "చలో భద్రాచలం" గిరిజనుల హక్కుల సాధన కోసం సాగుతున్న పోరాటంలో "చలో భద్రాచలం – ధర్మయుద్ధం" ఒక కీలక మలుపుగా నిలిచింది. భద్రాచలం భౌగోళిక పరంగా మాత్రమే కాకుండా ఉద్యమ పరంగా కూడా మరోసారి చారిత్రక కేంద్రబిందువుగా నిలిచింది. ఈ పోరాటం భవిష్యత్‌లో గిరిజన సమస్యల పరిష్కారానికి దిక్సూచి అవుతుందని పాల్గొన్న నాయకులు తెలిపారు.పాలకులు దీన్ని సామాజిక న్యాయం కోణంలో కూడా చూడాలి. "ధర్మయుద్ధం"గా గిరిజనులు నిర్వచించిన – హక్కులు అడుగుతుంటే మాత్రమే దొరకవు,గళంఎత్తి పోరాడితే తప్ప రాకపోవచ్చని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చుంచు రాంకృష్ణ, పోడెం వీరయ్య, రేగా కాంతారావు, ఆదివాసి నాయకులు మరియు వేలాది ఆదివాసిలు పాల్గొన్నారు.

# ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం ఎలికట్ట అమ్మవారు

### అంబా భవాని మాతా ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి
### నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకున్న" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్28:**ఎలికట్ట అమ్మవారు ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం అని,అమ్మవారి ఆశీర్వాదాలు ప్రతిఒక్కరి పైన ఉండాలని,ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ ఆలయానికి మా కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని గతంలో ఈ యొక్క దేవాలయ అభివృద్ధి కోసం మా నాన్న గారు పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారు అంబా భవాని మాతా దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణమ్మ తో మాట్లాడి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు వారిని ఆలయ సిబ్బంది మరియు పాలకవర్గం తమను శాలువాతో సత్కరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు వారి వెంట బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్,సీనియర్ నాయకులు ఇసునాతి శ్రీనివాస్,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నర్సింహ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు కళా రాత్రి అమ్మ వారిగా భక్తులకు దివ్యదర్శనం

### -సూర్య భగవాను కిరణాలు మొదట అమ్మవారిని తర్వాత పాదాలను , మరియు త్రిశూలని దర్శనం చేసుకొని వెళ్లిపోతాయి.
### -క్షేత్రంలో చాలా అద్భుతం ఘటం
### -రాత్రి దాండియా నృత్యాలతో అలరిస్తున్న భక్తులు.
### -శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి.





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో ని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రాయ క్షేత్రం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు ఉదయం సూర్య భగవాను కిరణాలు మొదట అమ్మవారిని తర్వాత పాదాలను , మరియు త్రిశూలని దర్శనం చేసుకొని వెళ్లిపోతాయని ఇది అద్భుతమని ఇంతటి మహంతర దృశ్యం ఎక్కడ లేదని క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు, ఆదివారం దేవి శరన్నవరాత్రి పురస్కరించుకొని ఏడవరోజు కళా రాత్రి అమ్మవారిగా భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు, అదేవిధంగా శత చండి హెూమము, లక్ష పసపర్చన, 108 దేవి అష్టోత్తర శతనామ మంత్ర కళాశాలలతో అభిషేకాలు నిర్వహించారు, 108 రకాల హారతులు అద్భుతంగా ఉంటాయి, కళా రాత్రి అమ్మవారిని దేవలయము ఆవరణ చుట్టు ప్రదర్శించారు, తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు , రాత్రి స్వామి వారు భవానీలతో కలిసి దాండియా నృత్యాలతో అలరిస్తారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుభ్రంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు, మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి ,అన్న ప్రసాదం కల్పించారు,

# మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2012,2013,2014 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

### 13 ఏళ్ల తర్వాత పాత జ్ఞాపకాలు
### మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పునాదులు..



**నమస్తే భారత్ :-మరిపెడ :**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, స్నేహబంధాలను బలపరచుకుంటూ, ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా నిర్వహించుకునే ఒక కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్యార్థులకు జీవితంలో కొన్ని బంధాలు కాలంతో మారిపోతాయి, కానీ కొన్ని కాలాన్ని దాటి నిలిచిపోతాయి. విద్యాసంస్థతో, గురువులతో స్నేహితులతో ఏర్పడిన బంధం అలాంటిదే. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, మనం తిరిగి ఆ పవిత్ర స్థలాన్ని దర్శించుకునే యాత్ర. ఇక్కడ విద్యను మాత్రమే కాదు, జీవన మార్గాన్ని, ధర్మాన్ని, సేవా భావాన్ని నేర్చుకున్నాం. ఈ పునఃసంధానం, ఆత్మకు ఆనందాన్ని, బంధాలకు బలాన్ని, సమాజానికి సేవా సంకల్పాన్ని అందిస్తుంది. మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2012,2013,2014 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో అత్మీయ సమ్మేళనం పాట పాటలతో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు చలపతిరావు దేవేందర్ రెడ్డి సంధ్యారాణి శంకర్ శ్రీనివాస్ సంధ్యారాణి తులసీదాస్ కవిరాజ్ శంకర్ లక్ష్మణ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.

### ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్




**నమస్తే భారత్ :-కేసముద్రం :**తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు..కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ.అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

సోమవారం,
సెప్టెంబర్ 29, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సద్దుల బతుకమ్మ నేపథ్యంలో ఎన్నికల శిక్షణ వాయిదా వేయాలి



**నమస్తే భారత్ :-తొర్రూరుదు:**సద్దుల బతుకమ్మ నేపథ్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణ వాయిదా వేయాలని ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో సుధాకరాచారి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేడు (సోమవారం) సద్దుల బతుకమ్మ నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారని, అదే సమయంలో ప్రభుత్వం ఎన్నికల శిక్షణ మహబూబాబాద్ లో నిర్వహించడం సరికాదన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సద్దుల బతుకమ్మ రోజు ఎన్నికల శిక్షణ సరికాదన్నారు. మహిళల మనోభావాలను ప్రభుత్వం గౌరవించాలన్నారు. తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ వేడుకను రాష్ట్ర ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారని, ఈ సమయంలో ప్రభుత్వం శిక్షణ పేరిట సెలవు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం సద్దుల బతుకమ్మ విషయంలో నిర్ణయం తీసుకొని ఎన్నికల శిక్షణ నిలుపుదల చేసి ఉద్యోగులకు సెలవు ప్రకటించాలని కోరారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు




**నమస్తే భారత్ :-తొర్రూరు:**మానుకోటలో జరిగిన లంబాడీల ఆత్మగౌరవ సభకు ఆదివారం తొర్రూరు నుండి లంబాడ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కో- కన్వీనర్ దారావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై లంబాడీల జోలికొస్తే ఊరుకోమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు మాదని అన్నారు. గోండు,కోయ నాయకులు లంబాడీలపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ జై సింగ్ నాయక్, నాయకులు ధరావత్ బాలు నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితి కిరిటి అవార్డు అందుకున్న నారాయణ



**నమస్తే భారత్ :-తొర్రూరు:** తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరంకుశ రఘు నారాయణ సాహిత్య పురస్కారం సాహితీ కిరీటి అవార్డు ను హైదరాబాదులో అందుకున్నారు. ఈ సందర్భంగా రఘు నారాయణ మాట్లాడుతూ తనలోని అక్షర సేవలు,సాహిత్య, సామాజిక,సృజనాత్మకతను గుర్తించి ఈ జాతీయ సాహితీ పురస్కారం సాహితీ కిరీటి అవార్డు అందించిన శ్రీ శ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం లకు కృతజ్ఞతలు తెలిపారు.

## తొర్రూర్ పీహెచ్‌సీలో డ్యూటీ డాక్టర్ల నిర్లక్ష్యం - రోగులు ఇబ్బందులు



**నమస్తే భారత్ :-తొర్రూరు** :మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం పూర్తిగా మూగపోయింది. పండుగ రోజున విధుల్లో ఉండాల్సిన డ్యూటీ డాక్టర్లు ఎక్కడికో వెళ్లిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆసుపత్రిలోకి వెళ్లిన వారు ఎదుర్కొన్న పరిస్థితి దారుణంగా మారింది. ఏ రూమ్ చూసినా తలుపులు మూసివేసి ఉండటంతో, చికిత్స కోసం వచ్చిన ప్రజలు నిరాశతో తిరిగి వెళ్లాల్సి వచ్చింది. విధి ప్రకారం ఎప్పుడూ అందుబాటులో ఉండాల్సిన వైద్యులు, పండుగ మత్తులో జై కొడుతూ డ్యూటీకి ఎగొట్టేశారు అన్న ఆరోపణలు స్థానికులవి. ఆసుపత్రిలో కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సులు మాత్రమే ఉండగా, వారు కూడా చికిత్సను పూర్తిగా నిర్వహించలేకపోయారు. తక్షణ చికిత్స కోసం వచ్చే గర్భిణీలు, వృద్ధులు, ప్రమాద బాధితులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. "ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి" అంటూ గ్రామస్థులు ఆరోగ్య శాఖ అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తొర్రూరులో బతుకమ్మ సంబరాలు, రాబోయే రావణ దహన కార్యక్రమాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్థల పరిశీలన చేశారు



**నమస్తే భారత్ :-తొర్రూరు** :మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా జరగనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పాలకుర్తి శాసనసభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ వేడుకలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరుగేలా చూడాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, వేదిక ఏర్పాటు, శానిటేషన్ వంటి అంశాలను వారు ప్రత్యేకంగా పరిశీలించారు..అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్టోబర్ 2వ తేదీన పట్టణంలోని యతీరాజారవ్ పార్కులో నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమం స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా పండుగలో భాగంగా జరిగే రావణ దహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసు విభాగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు..ఈ కార్యక్రమాల్లో అధికారులు, పోలీసు అధికారులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలందరూ కుటుంబాలతో కలిసి ఈ రెండు పండుగల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..

# మెడిసిన్ సీటు సాధించిన లోకేష్ కు ఆర్థిక సహాయం అందజేత



**నమస్తే భారత్ :-తొర్రూరు:**మహబూబాబాద్ జిల్లా చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు లోకేష్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంచిర్యాలలో అడ్మిషన్ పొందడంతో ఆదివారం విద్యార్థి తన పేరెంట్స్ తో కలిసి తాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు వెళ్ళి యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలిపి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లోకేష్ ను అభినందించి శాలువాతో సత్కరించి, ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి కూడా పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకంటే ఉత్తమ విద్యార్థులను తయారు చెయ్యడమే మా లక్ష్యమని, ఈ సారి ముగ్గురు విద్యార్థులు మా పాఠశాల నుండి మెడిసిన్ సాధించారని అన్నారు. మా పాఠశాల నుండి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతి సంవత్సరం పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించి వారిద్వారా ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కలగజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి,సంపత్ కుమార్,ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు ఓంప్రకాష్, మురళీకృష్ణ, భాస్కర్, సూర్య,విద్యార్థి తండ్రి యాకన్న, గ్రామస్థులు మహేందర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్నా కరాటే మాస్టర్లు







**ములుగు జిల్లా నమస్తే భారత్ ప్రతినిధి:**కరాటేలో ప్రతిభ కనబరిచిన ఆదివాసి ముద్దు బిడ్డలు కరాటే మాస్టర్లు
1)కోరం సాంబయ్య బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్ (చర్ల మండలం)
2)చంద హన్మాంతరావు బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ (తాడ్వాయి మండలం)
3)నల్లబోయిన సర్వేష్ బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ (వాజెడు మండలం)
4)గొంది మొగిలి బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ (గోవిందరావుపేట మండలం)
5)పాయం జైబాబు బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ (భద్రాచలం)
6)అట్టం కృష్ణయ్య బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ (ఏటూరునాగారం మండలం)
7)గొంది లక్ష్మణమూర్తి బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ (తాడ్వాయి మండలం)
8)పస్తం మహేష్ బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ (తాడ్వాయి మండలం)
చందా విశాల్ కరాటే బ్లాక్ బెల్ట్ (తాడ్వాయి, మండలం)

ఈ క్రమంలో ఆదివాసీల బిడ్డలకు అరుదైన గౌరవం దక్కిందని స్థానిక ఆదివాసులు హర్షం వ్యక్తం చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి గ్రామంలో ఈనెల 2025-09-22, 23, 24, 25 తేదీలలో జరిగిన గురుషోటోకాన్ కరాటే అకాడమీ ప్రత్యేక శిక్షణ శిబిరంలో బెల్ట్ టెస్ట్ గ్రేడింగ్ లో వీరి ఇరువురు ప్రతిభ కనబరిచి ఉత్తమ గుర్తింపు సర్టిఫికెట్లను పొందారు. కార్యక్రమంలో వరల్డ్ ఫునకోసి షోటో ఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా ప్రెసిడెంట్ హస్సేన్ ఇస్మాయిల్ మాస్టర్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే కోచ్, సూర్య షోటోకాన్ కరాటే అకాడమీ ఫౌండర్ టెక్నికల్ డైరెక్టర్ సురేష్ మాస్టర్ గురు షోటోఖాన్ కరాటే అకాడమీ ఊరుకొండ చంద్రశేఖర్ తెలంగాణ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ క్యాంప్ జరిగింది. కాగా షోటోకాన్ గ్రాండ్ మాస్టర్లు పాల్గొన్నారు. సూర్య షోటోకాన్ కరాటే అకాడమీ నాగచైతన్య, పడిగాపూర్ గ్రామానికి చెందిన డి రక్షిత, ఏటూరునాగారానికి మండలం షాపల్లి గ్రామానికి చెందిన పి నందిని, భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పి ప్రవళిక, డి శ్వేత, ట్రైనింగ్ క్యాంపులో పాల్గొని వెపన్ నాన్ చాక్ కట డబుల్ డ్రాగన్ స్టిక్ కటా స్వార్డ్ కటా లో శిక్షణ పొందారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ ఆత్మ రక్షణ కోసం విద్యార్థినులకు శిక్షణ అందివ్వాలని ప్రభుత్వాన్ని ప్రగాఢంగా కోరుకున్నారు.

## జన్మదిన వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్



**నమస్తే భారత్ :- నరసింహులపేట** :మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన చిర్ర ఉపేంద్ర గౌడ్ - నాగమణి దంపతులు తమ పిల్లలు బాబు శ్రీహాన్స్ మరియు పాప లక్షిత మొదటి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సంతోషవంతమైన వేడుక దంతాలపల్లి బాలాజీ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి, తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల ఆనందం, తల్లిదండ్రుల సంతోషం ప్రతి ఒక్కరిని ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్నేహితులు మరియు ఇతర ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో చేరి వేడుకను మరింత ప్రత్యేకంగా, సంతోషకరంగా తీర్చిదిద్దారు. అందరి ఆశీర్వాదాలు, ఆనందకర వాతావరణం మధ్య ఈ వేడుక అందరికి ఆనందంగా, గుర్తుండేలా నిలిచింది.

## చిన్నారి అఖిలను ఆశీర్వదించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, యల్లంపేటలోని చిల్లంచర్ల గ్రామం మాజీ సర్పంచ్ కుమారుడి కూతురు అఖిల ఉయ్యాల ఫంక్షన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమానికి గౌరవ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై, చిన్నారి కోసం హృదయపూర్వక ఆశీర్వాదాలు అందించారు. ఆమె జీవితం ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు మరియు గ్రామస్తులు ఉత్సాహభరితంగా ఈ ఫంక్షన్‌లో పాల్గొన్నారు. డాక్టర్.రామచంద్రనాయక్ హాజరు ఈ శుభావసరానికి మరింత ఘనతను, శోభను ఆనందాన్ని కలిగించింది.

### ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.సీజనల్ వ్యాధులకు చెక్..ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

## బీసీలపై సవతి ప్రేమను చూపిస్తున్న రేవంత్ రెడ్డి

**కోల్పూర్ గ్రామం బిసి నాయకులు డిమాండ్**



**ననమస్తే భారత రిపోర్టర్ లక్ష్మణ్,,నారాయణపేట జిల్లా** కోల్పూర్ గ్రామం మాగనూరు మండలం, నారాయణపేట జిల్లా పరిధిలోని కొలుపూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీలపై సవతి ప్రేమ చూపిస్తున్నాడని కోల్పూర్ బీసీ నాయకులు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వకుండా 42 శాతం మాత్రమే ఇవ్వడం జరిగింది అది కూడా ఒక చేయి తో రెండవ చేయితో కోర్టులో కేసు వేయించడంలో రేవంత్ రెడ్డికి మించిన మేధావులు తెలంగాణ రాష్ట్రంలో లేరంటూ మండిపడ్డారు అయితే బీసీలకు జనాభా ప్రతిపదికన 55% రిజర్వేషన్లు రావాలి కానీ నలభై రెండు శాతం రావడంలో కూడా బీసీలపై రేవంత్ రెడ్డికి సవతి ప్రేమ ఉన్నదని ఈ విధంగా కనబరుస్తున్నది నేటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ మేనిఫెస్టోల్ ప్రకారం మాట నిలబెట్టుకోవాలని బిసి నాయకులు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కెవి నరసింహ స్వామి గౌడ్ బంగి ఉమేష్ ముదిరాజ్ మహేష్ కుమార్ ముదిరాజ్ కురువ సిద్ధప్ప పుట్టి నరేష్ ముదిరాజ్ బుర్రే తాయప్ప సుకుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయడం జరిగింది మీ కొల్పూర్ గ్రామం బిసి నాయకులు 9393203075

## దేశవ్యాప్తంగా నిత్యవసర సరుకులకు భారీగా జిఎస్టి తగ్గింపు సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్



**నమస్తే భారత్ :-హైదరాబాద్** తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేకూరే విధంగా పన్నుల భారం తగ్గిస్తూ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ ( జిఎస్టి) లో తగ్గింపు చేపట్టిన దేశ ప్రియ నాయకుడు, విశ్వనాయకుడు,భారత గర్వకారణం శ్రీ నరేంద్ర మోడీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సాదారణ కుటుంబాలు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు, చిన్నచిన్న ఆర్థిక కార్యకలాపాలపై ఆధారపడి జీవించే వర్గాలపై నుండి భారం తీసేయడానికి, మోడీ విషనరీ లీడర్షిప్ తో తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమూల్య వరం. ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రతి అడుగులోనూ కృషి చేస్తున్న మోడీ ఇప్పటికీ ఆ వర్గాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు చూపిన ఈ దయ తెలంగాణ జనజీవనానికి ఆశాకిరణం. ప్రజల సుఖసమృద్ధులను పెంపొందించేందుకు రెలెంట్లేస్ గా పని చేస్తున్న మోడీ కి ఓబీసీ మోర్చా తరపున గాఢమైన నమస్కారాలు. ఎన్నో దశాబ్దాలుగా ఎవ్వరూ పట్టించుకోని సామాన్య జనాల సమస్యలను గమనించి, పన్ను భారాన్ని తగ్గించడం ద్వారా మోడీ మళ్లీ ఒకసారి ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో వ్యాపార కార్యకలాపాలు ఉత్సాహంగా అభివృద్ధి చెంది, ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రజల జీవన స్థాయి మరింత మెరుగుపడుతుంది. మా ప్రధాని పై ఉంచిన విశ్వాసం తెలంగాణ ప్రజలు మరోసారి ధృవీకరిస్తారని నమ్ముతున్నాను. జయహో మోడీ జీ, జయహో భారత మాతా ఆయన పేర్కొన్నారు.

# 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు 3 దశల్లో, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు 2దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణకు రూ.350 కోట్ల బడ్జెట్?ను ప్రతిపాదించింది. ఇప్పటికే రూ.3.08 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 1,67,03,163 మంది గ్రామీణ ఓటర్ల ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ప్రత్యక్షంగా, 565 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు పరోక్షంగా ఎన్నికలు జరుగుతాయి. మొత్తం పంచాయతీల్లో వందశాతం ఎస్టీ లున్న పంచాయతీలు 1,248, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోనివి 1,289, ఇతర ప్రాంతాల్లోనివి 10,223. రాష్ట్రంలో 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు పార్టీలు తమ గుర్తులపై జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పాల్గొంటాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి. అధికంగా మహిళా ఓటర్లే : తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 1,67,03,168 మంది ఓటర్లలో 85,36,770 మంది మహిళలు, 81,65,894 మంది పురుషులు, 504 మంది ఇతరులు.ఎక్కువగా సమస్యాత్మక కేంద్రాలు : రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 31,377 పోలింగ్




కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందులో 8,123 సమస్యాత్మక, 8,113 అతి సున్నిత, 515 అత్యంత సున్నితమైనవి. 1,12,720 పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో 19,774 సమస్యాత్మకం, 21,093 అతి సున్నిత, 2,324 అత్యంత సున్నితమైనవి.బ్యాలెట్ బాక్సుల వివరాలు : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 37,652, పంచాయతీ ఎన్నికలకు 1,35,264 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా 1,18,547 సిద్ధం చేశారు.ఎన్నికల సిబ్బంది : జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 651 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు 2,337 మంది ఆర్వోలు, 2,340 మంది ఏఆర్‌వోలు, 39,533 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,58,725 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 4,956 మంది ఆర్వో మొదటి దశ, 14,407 మంది ఆర్వో రెండో దశ, 79,798 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,03,318 మంది ఇతర సిబ్బంది పాల్గొంటారు.మూడు దశల్లో ఎన్నికలు :పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో 41 మండలాల్లోని 1,098 చోట్ల జరుగుతాయి. ఇక్కడ 9,324 వార్డులున్నాయి.రెండో దశలో 272 మండలాల్లోని 5,910 గ్రామాల్లో నిర్వహిస్తారు. 52,190 వార్డులున్నాయి. మూడో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాల్లో చేపడతారు. ఇక్కడ 51,020 వార్డులున్నాయి.మొదటి దశలో 290 జడ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీలు, రెండో దశలో 275 జడ్పీటీసీలు, 2,786 ఎంపీటీసీల్లో ఎన్నికలు జరుగుతాయి.జీవో జారీ చేసిన ప్రభుత్వం : స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ సర్కార్? కసరత్తు వేగవంతం చేసింది. ఈ దిశగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమశాఖ జీవోనువిడుదల చేసింది. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సు మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జీవో నంబర్ 9ను జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితిని ఎత్తివేసి, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు(జీవో) ఇవ్వాలని ఇటీవల కేబినెట్? నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు జరగాలని హైకోర్టు గడువు నిర్దేశించినందున దానికి అనుగుణంగా 42% బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# అలర్ట్ ఉధృతంగా మూసీ ప్రవాహం నిలిచిన రాకపోకలు

**హైదరాబాద్, యాదాద్రి, సెప్టెంబరు28:** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు దంచికొడుతుండటంతో చెరువులు, వాగులకు వరద నీరు భారీగా చేరుకుంది. అయితే, యాదాద్రి జిల్లాలో ఉధృతంగా మూసీ నది ప్రవహిస్తోంది. జూలూరు – రుద్రవల్లి బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ఉధృతి పోటెత్తింది. మూసీ ఉధృతితో పోచంపల్లి –బీబీనగర్ మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. వలిగొండ మండలం సంగెం – భీమలింగం కత్వ వద్ద పై నుంచి మూసీ వరద ప్రవహిస్తోంది. దీంతో చౌటుప్పల్ – భువనగిరి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బారీకేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు.దెబ్బతిన మూసారాంబాగ్ రోడ్డుఅయితే, భారీ వర్షంతో వచ్చిన వరదకు దెబ్బతింది మూసారాంబాగ్ రోడ్డు. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలు పూర్తిగా ఆపేశారు అధికారులు. ఇటీవల కురిసిన వర్షానికి భారీగా వరద చేరుకోవడంతో మూసారాంబాగ్ బ్రిడ్జిపై తాత్కాలికంగా ఉన్న సర్వీసు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డు పెచ్చులు ఊడిపోయింది. రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ



రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. మూసారాంబాగ్ బ్రిడ్జి ప్లై ఓవర్ నిర్మాణం చేస్తోండటంతో.. ఓ పక్కగుండా ఉన్న రోడ్డుపై తాత్కాలిక రాకపోకలకు అధికారులు అనుమతించారు. అయితే ఆ రోడ్డు కూడా వర్షపు నీటికి పూర్తిగా దెబ్బతినడంతో మూసివేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ మార్గంలో రాకపోకలు సాగించవద్దని అధికారులు కోరుతున్నారు. ఈ విషయంపై అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతి దివాకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీర కౌశిక్‌లు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారీకేడ్‌లను ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు ఈ మార్గంలోకి రాకుండా బ్రిడ్జికి ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.హైదరాబాద్‌లో శాంతించిన మూసీ నది..మరోవైపు.. హైదరాబాద్ నగరంలో శాంతించింది మూసీ నది. మూసీ వరద తీవ్రత తగ్గింది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి అవుట్ ఫ్లో తగ్గుతోంది. ఎగువ నుంచి మూసీకి వస్తున్న ఇన్ ఫ్లో తగ్గడంతో.. అవుట్ ఫ్లో తగ్గింది. ఈ మేరకు జలమండలి అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఉస్మాన్ సాగర్‌కి ఇన్ ఫ్లో – 1,100 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో – 884 క్యూసెక్కుల వరద నీటిని మూసీలోకి విడుదల చేశారు. హిమాయత్ సాగర్‌కి 4వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరుకుంది. 3,851 క్యూసెక్కుల అవుట్ ఫ్లో మూసీలోకి వదిలారు. అయిత్తే, మూసీ ఉగ్రరూపంతో ఆందోళనకు గురవుతున్నారు మూసీ పరివాహక వాహక ప్రాంతవాసులు.

# గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ ప్రాజెక్టుకు శ్రీకారం

**హైదరాబాద్:** ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడానికి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు ఔటర్ రింగ్ రోడ్ వద్ద రవిర్యాల్ (టాటా ఇంటర్‌చేంజ్) నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ అమంగల్ (రతన్ టాటా రోడ్) వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్1 నిర్మాణాన్ని చేపడుతోందని హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్ణీత సమయానికి పూర్తి చేయడానికి కట్టుబడి ఉందన్నారు. పర్యావరణహిత, సుస్థిర మౌలిక వసతులను అందించడం ద్వారా ప్రాంతీయ రవాణా అవసరాలను తీర్చడానికి కృషి చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు శంకుస్థాపన చేసి అనంతరం ప్రసంగిస్తారు ప్రధాన అంశాలు మొత్తం 41.50 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించనున్నారు.మొదటి దశలో రవిర్యాల్ టాటా ఇంటర్‌చేంజ్ నుండి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.20 కి.మీ.రెండో దశలో మీర్‌ఖాన్‌పేట్ నుండి అమంగల్ వరకు 22.30 కి.మీ.లు.రైట్ ఆఫ్ వే : 100 మీటర్లు (పాక్షిక యాక్సెస్-కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే), 3ం3 లేన్ మెయిన్ కెరేజ్ వే (భవిష్యత్తులో 4ం4 లేన్లకు



విస్తరించదగినది), ప్రత్యేక మెట్రో/రైల్వే కారిడార్, గ్రీన్‌బెల్ట్స్, సైకిల్ ట్రాక్స్, ఫుట్‌పాత్‌లు మరియు సర్వీస్ రోడ్లు.గ్రామాలు: రెండు దశల్లో కలిపి 14 గ్రామాలను కవర్ చేస్తూ రోడ్డు నిర్మాణం.మొదట దశలో తొమ్మిది గ్రామాలు. ఇందులో కొంగర ఖుర్ద్, ఫిరోజ్‌గూడ, కొంగర కలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచులూరు, గుమ్మడవెల్లి, పంజగూడ, మీర్‌ఖాన్‌పేట్. (మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు మండలాలు రంగారెడ్డి జిల్లా)రెండో దశలో ఐదు గ్రామాలు : కుర్మిడ్డ, కడ్తాల్, ముద్విన్, ఆకుతోటపల్లి, అమంగల్. భవిష్యత్తులో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (మెట్రో/రైలు)కు సౌకర్యం ఉంటుంది. పరిశ్రమలు, లాజిస్టిక్స్ సౌకర్యం: పరిశ్రమలు, ఐటీ హబ్‌లు, ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్సిటీ, ఈ-సిటీ మరియు ప్రాంతీయ మార్కెట్లకు వేగవంతమైన రవాణా అందుతుంది.భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానం: రహదారి ద్వారా హైదరాబాద్ నుండి రాబోయే ఫ్యూచర్ సిటీకి సులభ రవాణా ఐటీ పార్కులు, పరిశోధనా కేంద్రా లు, ఆధునిక నివాస సముదాయాలకు అనుసంధానం.స్కిల్ యూనివర్సిటీ అనుసంధానం: యూనివర్సి టీ మరియు సమీప పరిశ్రమల మధ్య సులభ రవాణా ఔషధ, ఎలక్ట్రానిక్స్, ఐటీ, అనుబంధ రంగాల్లో లక్షలాది యువతకు ఉద్యోగ , ఉపాధి: నిర్మాణ దశలో ఉపాధి సృష్టి, ప్రాజెక్ట్ పూర్తయ్యాక ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి.సుస్థిర రవాణా: సైకిల్ ట్రాక్స్, గ్రీన్‌బెల్ట్స్, ఫుట్‌పాత్‌లు, భవిష్యత్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌కు సౌకర్యం %-% పర్యావరణహిత రవాణా.ఈ-సిటీ లింక్:లి సెమీకండక్టర్, హార్డ్‌వేర్ ఉత్పత్తి పరిశ్రమలకు సులభ రవాణా. ఎగుమతులకు ప్రోత్సాహం. "మేక్ ఇన్ తెలంగాణ" లక్ష్యానికి బలాన్నిస్తుంది.

# నల్లమల పులి పిల్లిలా ఇంట్లో కూర్చోవాలా ఆల్మట్టి వద్దకు వెళ్లి గర్జించాల్నా


**అచ్చంపేట :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. నల్లమల పులి అని చెప్పుకునేటోడు పిల్లిలా ఇంట్లో కూర్చోవాలా. ఆల్మట్టి వద్దకు వెళ్లి గర్జించాల్నా.. అని కేటీఆర్ నిలదీశారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జనగర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.పక్కనే కర్ణాటక రాష్ట్రం ఉంటది.. కృష్ణా మీద ఆల్మట్టి డ్యాం ఉంటది. అప్పుడున్న ఏపీ ప్రభుత్వం.. ఈ ఆల్మట్టి డ్యాం కడితే తెలంగాణకు, ఏపీకి నీళ్లు రావని పోరాటం చేసింది. అయితే అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న ఒక నిర్ణయం తీసుకుంది. 519 మీటర్ల మీద ఉన్న ఆల్మట్టిని మరో 5 మీటర్లు పెంచుతాం.. 18 ఫీట్లు ఎత్తుకు పెంచుతాం అని కర్ణాటక నిర్ణయించింది. రూ. 70 వేల కోట్లు ఖర్చు పెట్టి కిందకు చుక్క నీరు రాకుండా ప్రయత్నిస్తుంది కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం. నల్లమల్ల పులి అని చెప్పుకునే రేవంత్%ా% 18 ఫీట్లు డ్యాం ఎత్తు పెంచి పాలమూరుకు చుక్క నీరు రాకుండా చేస్తే నల్లమల్ల పులి అనేటోడు పిల్లిలా ఇంట్లో కూర్చోవాలా%ా%.? అక్కడకు వెళ్లి గర్జించాల్నా.. అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.నిజమైన పులి ఎలా ఉంటుందంటే..



నడిగడ్డకు నీళ్లు వస్తలేవని మా నీళ్లు మాకు రావాలని.. చెప్పి ఆర్డీఎస్ వరకు కేసీఆర్ పాదయాత్ర చేశారు. రాయలసీమ ఎమ్మెల్యే ఒక మాట అన్నాడు.. అదేంటంటే కేసీఆర్ బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు నడిగడ్డకు నీళ్లు రావాలని చెప్పి.. ప్రభుత్వం మీద ఒత్తిడి చేసే ప్రయత్నం చేస్తున్నాడు.. కేసీఆర్ బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి తూములు కిందకు దించితే వాటిని బాంబులతో బద్దలు కొడుతామని చెప్పిండు.. నిజమైన పులి కేసీఆర్ తక్షణమే స్పందించి.. ఆర్డీఎస్ తూముల వద్దకు అడుగు పెడితే.. అక్కడే ఉన్న సుంకేశుల బరాజ్‌ను వెయ్యి బాంబులతో తూనతునకలు చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. మరి నల్లమల్ల పులికి ఆ దమ్ము లేదా..? ఆ తెగువ లేదా..? పాలమూరు ఎండిపోయే పరిస్థితి వస్తే, నల్లగొండకు చుక్క నీరు రాని పరిస్థితి వస్తే.. మనకు కేఎల్ఐ లిఫ్ట్ ఎక్కడిది.. పాలమూరు ఎత్తిపోతల ఎక్కడిది.. శ్రీశైలంలోకి కృష్ణా రాకపోతే పైకి నీళ్లు తెచ్చుకునే అవకాశం ఎక్కడిది అని ఆలోచించాలని కోరుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.ఆల్మట్టి ఎత్తుపై రాహుల్ గాంధీ, రేవంత్ మాట్లాడారు. కానీ తిరిగి కొట్లాడేది మాట్లాడేది తెలంగాణ ప్రయోజనాల కోసం ఒక్క కేసీఆర్ మాత్రమే. కేసీఆర్ దండుగా ఈ అచ్చంపేట గడ్డ మీద నుంచి అడుగుతున్నాం.. రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని. ఆల్మట్టిని ఆపే దమ్ముందా.. లేదంటే ఈ గులాబీ దండు బయల్దేరి ఆల్మట్టిని అడ్డుకోవాలా..? నీ ప్రభుత్వానికి దమ్ము తెగింపు ఉంటే రాహుల్ వద్దకు కర్ణాటక సీఎంను పిలిపించి.. ఆల్మట్టి ఎత్తును విరమించుకోవాలని డిమాండ్ చేయ్.. దాన్ని వెంటనే ఆపేయ్. ఆ దమ్ము నల్లమల పులికి ఉందా.. అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక స్పందించిన బండారు విజయలక్ష్మీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థిని పార్టీ నిర్ణయం మేరకే ఖరారు చేస్తారని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, అలాయ్ బలాయ్ కార్యక్రమం చైర్మన్ బండారు విజయలక్ష్మీ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో బండారు విజయలక్ష్మీ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆమె పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా బండారు విజయలక్ష్మీ మాట్లాడుతూ.. ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసలు ఈ కార్యక్రమంలో 2005లో జయగార్డెన్ వేదికగా ప్రారంభమైందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.అలా ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎంతో మంది రావడం అదృష్టమన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసిన మొదటి కార్యక్రమం అలాయ్ బలాయ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు



పద్మా అవార్డులు సైతం దక్కించుకున్నారన్నారు. తెలంగాణ సాంస్కృతికి ఇది కేంద్రంగా ఉంటుందన్నారు. అలాగే ఆపరేషన్ సింధూర్‌ను అభినందిస్తూ సన్మాన కార్యక్రమం సైతం చేపడతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర, రాష్ట్రలకు చెందిన మంత్రులు సైతం హాజరువుతారన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులందరిని ఆహ్వానం అందించామని తెలిపారు.కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతోపాటు ఆయన కుటుంబం ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి వందలాది మంది ప్రముఖులు హాజరవుతారన్న సంగతి అందరికి తెలిసిందే.

# బిగ్ బ్రేకింగ్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్, సెప్టెంబరు28 :** శంషాబాద్ ఎయిర్ పోర్టుకు (ఆదివారం) బాంబు బెదిరింపు చేశారు దుండగులు. బాంబు ఉందంటూ ఈమెయిల్ పంపించారు దుండగులు. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ సిబ్బంది ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు అధికారులు. ప్రయాణికులను అప్రమత్తం చేశారు




ఎయిర్‌పోర్టు అధికారులు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు అధికారులు. ప్రయాణికులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని పేర్కొన్నారు ఎయిర్‌పోర్టు అధికారులు.కాగా, ఇటీవల కాలంలో పలు రాష్ట్రాల్లోని ఎయిర్‌పోర్టులకు దుండగులు మొయిల్స్ ద్వారా బెదిరింపులు చేస్తున్నారు. ఢిల్లీలోని పలు పాఠశాలలకు కూడా బెదిరింపు కాల్స్ చేసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారులు అలర్ట్ అయ్యారు. అసలు ఈ కాల్స్ ఎవరూ చేస్తున్నారనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో జనం సామర్థ్యం ఉండే ప్రదేశాల్లో అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# హాజీపూర్‌లో నకిలీ నోట్ల కలకలం ఆ బ్యాంకు పేరుతో నోట్లు

**మంచిర్యాల:** హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్లు కలకలం రేపాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుడిపేటలో నోట్ల మార్పిడికి పాల్పడ్డారు. దుండగులు నోట్ల మార్పిడి చేస్తున్న సమయంలో వారిపై అనుమానం వచ్చిన స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు



తరలించారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. గుడిపేటలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో నోట్ల మార్పిడి చేస్తుండగా.. ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకుని వారిని పట్టుకుని, నిందితుల నుంచి నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నోట్లు చిల్డ్రన్ బ్యాంకు పేరుతో ముద్రించినట్టు గుర్తించామని స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. నిందితులను రిమాండ్‌కు తరలించి విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మంత్రి పొంగులేటి నివాసంపై ఈడీ దాడులకు ఏడాది పూర్తి



**హైదరాబాద్:** కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంపై ఈడీ దాడులు జరిగి సరిగ్గా ఏడాది గడిచినా, ఆ దాడుల్లో ఏం జరిగిందనే విషయం ఇప్పటికీ ఒక పెద్ద రహస్యమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ దాడుల తదనంతర పరిణామాలే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య అపవిత్ర బంధానికి నిదర్శనమని పేర్కొన్నారు. దాడుల సమయంలో మంత్రి ఇంట్లోకి రెండు కరెన్సీ నోట్ల లెక్కింపు యంత్రాలను తీసుకువెళ్లినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి.ఏడాది గడిచినా ఈ విషయంలో ఈడీ గానీ, బీజేపీ గానీ, సంబంధిత కాంగ్రెస్ మంత్రి గానీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని చెప్పారు. దాడుల తర్వాత తదుపరి చర్యలు లేవు, కేసు నమోదు కాలేదు, కనీసం ప్రెస్ రిలీజ్ కూడా విడుదల చేయలేదన్నారు. ఇంతటి గొప్ప ఘనత సాధించి, విజయవంతంగా 'వాషింగ్ మెషిన్‌ని' (నల్లధనాన్ని తెల్లగా మార్చే కేంద్రాన్ని) నడుపుతున్నందుకు కేంద్ర మంత్రులు అమిత్ షాకు, నిర్మలా సీతారామన్‌కు, వారి ఈడీ బృందానికి అభినందనలలు అంటూ కేటీఆర్ సెటైర్ వేశారు. బీజేపీ మరియు కాంగ్రెస్ మధ్య ఉన్న అపవిత్ర బంధానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# వరంగల్‌లో బీజేపీకి షాక్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. 24వ డివిజన్‌కు చెందిన భజరంగ్ దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, గోరక్ష ప్రముఖ్ సంగినేని రాజేష్, 25వ డివిజన్‌కు చెందిన బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షుడు గొంద లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ..బీజేపీ గత 12 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలను మోసం చేసింది. స్విస్ బ్యాంక్‌లలోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.10 లక్షలు వేస్తామని చెప్పి గద్దెనెక్కిన నాయకులు ఈ రోజు దేశంలోని సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు.
వరంగల్ తూర్పులో బీజేపీకి చెందిన కీలక నేతలే ఇప్పుడు బీజేపీ వైఫల్యాలను గుర్తించి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ నాయకులు సీతారాం, సోను, మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, యువజన నాయకులు రాజ్ పటేల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఏపీ ప్రజలపై ఉండాలి



**విజయవాడ, సెప్టెంబరు28 :** విజయవాడ ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవిత ఆదివారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి సవితకి వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు అర్చకులు. కొండపై ఏర్పాట్లు చేసిన ఆరోగ్య శిబిరాలను పరిశీలించారు. మంత్రి సవితకు సంప్రదాయరీతిలో ఘన స్వాగతం పలికారు దేవస్థానఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఏపీ ప్రజలపై కనక దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. నేటి నుంచి దర్శన టిక్కెట్లు లేకుండా భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులతో మాట్లాడారు మంత్రి సవిత. ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు భక్తులు.మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక పూజలుఅలాగే, విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలోని కృష్ణమ్మకు పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి. ఏపీ సుభీక్ష్యంగా ఉండాలని వేడుకున్నారు మంత్రి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా రాష్ట్రాభివృద్ధి జరిగి స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారం కావాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రార్థించారు.

# తిరుమలలో బ్రహ్మోత్సవ శోభ మోహినీ అలంకారంలో శ్రీనివాసుడు



**తిరుమల :** క్షేత్రంలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం ఉదయం మలయప్పస్వామి దర్శనం భక్తులను కట్టిపడేసింది. ఉదయం జరిగిన వాహన సేవలో మలయప్పస్వామి వారు అద్భుతమైన మోహినీ అలంకారంలో, సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. స్వామివారి పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు కూడా అలంకృతుడై భక్తులకు అభయం ఇచ్చారు. ఈ అపురూప దృశ్యాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో నాలుగు మాడ వీధుల్లో స్వామివారిని అనుసరించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వాహన సేవలో పెదజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, తితిదే () ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లోనే అత్యంత విశిష్టమైన, భక్తులు ఆసక్తిగా ఎదురుచూసే శ్రీవారి గరుడ వాహనసేవ ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం కానుంది. గరుడోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో, తితిదే, పోలీసు అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# గాంధీ హిల్‌కు పూర్వ వైభవం: ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ,సెప్టెంబర్ 28:** విజయవాడలోని గాంధీ హిల్‌కు పూర్వ వైభవం తీసుక వచ్చే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. ఆదివారం విజయవాడలోని గాంధీ హిల్ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గాంధీ హిల్ అభివృద్ధి పనుల పురోగతిపై కమిటీ సభ్యులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ విలేకర్లతో మాట్లాడుతూ.. అక్టోబర్ 2వ తేదీన గాంధీ క్షేత్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారని తెలిపారు.ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో నక్షత్రశాలను పునర్నిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ అభివృద్ధిలో గాంధీ హిల్‌కు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. విజయవాడకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా గాంధీ హిల్ నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గాంధీ హిల్ అభివృద్ధికి తన ఎంపీ నిధులను సైతం కేటాయిస్తానని స్పష్టం చేశారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా గాంధీ హిల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గాంధీజీకి సంబంధించిన పూర్తి సమాచారంతో ఒక మ్యూజియంను సైతం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. గాంధీ హిల్స్ సర్వాంగ సుందరంగా అధికారులు తీర్చిదిద్దుతున్నారని చెప్పారు.మరోవైపు ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో విజయవాడ ఉత్సవ్ పేరిట నగరంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. వీటిని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీగా విజయవాడకు తరలి వస్తున్నారు. ఈ ఉత్సవ్ కార్యక్రమానికి రోజుకొక ప్రముఖుడు హాజరవుతున్నారు. ఇప్పటికే భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సైతం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగతి తెలిసిందే. ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం.. దసరా ఉత్సవాలతోనే ముగియనున్నాయి. అంటే డిసెంబర్ 2వ తేదీతో ముగియనున్నాయి.

# తిరుమలలో భక్తుల రద్దీ టీటీడీ కీలక నిర్ణయం




**తిరుమల, సెప్టెంబర్ 28:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఇంకా చెప్పాలంటే.. తిరుమల్లోని రహదారులు, క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లు, గ్యాలరీలు అన్నీ భక్తులతో నిండిపోయాయి. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. అలిపిరి నుంచి తిరుమలకు వచ్చే రెండో ఘాట్ రోడ్డులో కేవలం బస్సులను మాత్రమే అనుమతించాలని నిర్ణయించింది. అలాగే తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో మాత్రం ద్విచక్ర వాహనాలకు మినహా అన్ని వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఘాట్ రోడ్డులో బస్సులను మాత్రమే అనుమతి ఇస్తుండడంతో.. బస్సుల్లోకి ఎక్కేందుకు భక్తులు ఎగబడుతున్నారు.సెప్టెంబర్ 23వ తేదీ నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు.. స్వామి వారిని దర్శించుకునేందుకు తిరుమలకు పోటెత్తారు. దీంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అదీకాక.. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారు.. వివిధ రూపాల్లో తిరుమాడ వీధుల్లో విహరించనున్నారు. ఆ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని వీక్షించేందుకు శనివారం రాత్రి నుంచి భక్తులు తిరుమాడ వీధుల్లో వేచి ఉన్నారు. ఇక శ్రీవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేసుకొచ్చిన వాహనాలతో తిరుమల నిండిపోయింది. దీంతో తిరుమలకు వాహనాలు వెళ్లినా.. అక్కడ వాటిని నిలిపే పరిస్థితి అయితే లేదు. దీంతో టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమలలోని నాలుగు మాడ వీధుల్లో పర్యవేక్షణకు

# కూటమి ప్రభుత్వానికి భయపడి ప్యాలెస్‌కే జగన్ పరిమితమయ్యారు



అనంతపురం, సెప్టెంబరు28 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెపై, వైసీపీ డిజిటల్ బుక్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వానికి భయపడి ప్యాలెస్‌కే జగన్ పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై ఏమాత్రం సంబంధం లేకుండా రాజకీయ లబ్ధి కోసమే దండయాత్ర చేయడం జగన్ నైజమని ఫైర్ అయ్యారు. (ఆదివారం) అనంతపురంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి సత్య కుమార్. ప్రజలపై దాడులు చేయడం తలకాయలు నరకడం, తలకాయలు తొక్కించటం, రప్ప రప్ప అనటం ఇలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడటమే జగన్ వ్యక్తిత్వమని ధ్వజమెత్తారు. విష సంస్కృతిని అలవరుచుకున్న పార్టీ వైసీపీ అని ఆక్షేపించారు. వైసీపీ నేతలు బెదిరిస్తే ప్రజలు భయపడే వారు ఎవరూ లేరని హెచ్చరించారు. ప్రజలు ఓట్లు వేయలేదు కాబట్టే అధికారంలోకి వస్తే మీ అంతు చూస్తాం అంటూ బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు.ప్యాలెస్‌లో కూర్చొని కలలు కంటూ ఉండటమే జగన్‌కి తెలుసు అని ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే వైసీపీకి తగిన గుణపాఠం రాష్ట్ర ప్రజలు చెప్పారని గుర్తుచేశారు. జగన్‌కి మానసిక పరిస్థితి బాలేదని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చేది లేదు, సచ్చేది లేదని ఎద్దేవా చేశారు మంత్రి సత్య కుమార్.ప్యాలెస్‌లో కూర్చొని కలలు కంటూ ఉండటమే జగన్‌కి తెలుసు అని దెప్పిపొడిచారు. ఇప్పటికే వైసీపీకి తగిన గుణపాఠం రాష్ట్ర ప్రజలు చెప్పారని గుర్తుచేశారు. జగన్‌కి మానసిక పరిస్థితి బాలేదని విమర్శించారు. 2024లో కేవలం 11 సీట్లకే రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారని.. జరగబోయే ఎన్నికల్లో ఆ సీట్లు కూడా వైసీపీకి రావు అని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# తమ్ముళ్లు ఇలా చేయండి సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, సెప్టెంబరు28:** తెలుగుదేశం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (ఆదివారం) టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలకు అధినేత పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని ఉద్ఘాటించారు.. దేశంలో ఇదొక నూతన అధ్యాయమని చెప్పుకొచ్చారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. జీఎస్టీ ఉత్సవ్‌లో భాగంగా జీఎస్టీ సంస్కరణలను వివరిద్దామని మార్గనిర్దేశం చేశారు. కనీసం ఏపీ వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలని సూచించారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణలో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. టూ వీలర్, ఏసీలు, కార్ల, వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయని వివరించారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులకు తగ్గాయని... రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తుచేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ. 8 వేల కోట్ల మేర లబ్ధి జరుగుతోందని వెల్లడించారు.ఏపీకి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణలతో ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించామని అన్నారు. అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కార్యకర్తల భాగస్వామ్యంతో యోగాడే సక్సెస్ అయిందని గుర్తుచేశారు. అలాగే జీఎస్టీ ఉత్సవ్‌ను సక్సెస్ చేయాలని మార్గనిర్దేశం చేశారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని... అదే వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తారని.. ఇదేం ద్వంద్వం వైఖరి.. ఇది డ్రామా కాదా.? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పార్టీ కార్యకర్తలైనా. నాయకులైనా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉండాలని సూచించారు.మంచి చెడులను ప్రజలకు వివరించాలని మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం అసమర్ధ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందని తెలిపారు. 15 నెలల కాలంలో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని నొక్కిచెప్పారు. ఏపీలో అనేక సమస్యలను పరిష్కరించామని స్పష్టం చేశారు. నేడు తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వివరించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ సహా తరహా లో అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# వైసీపీ ఎమ్మెల్యేల భవిష్యత్ చెప్పిన యనమల



**అమరావతి, సెప్టెంబర్ 28 :** ప్రతిపక్షహోదా ఇవ్వకుంటే శాసనసభకు రానని భీష్మించుకుని కూర్చొన్న పులివెందుల ఎమ్మెల్యే, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి భవితవ్యం మీద టీడీపీ సీనియర్ నేత, పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. జగన్మోహన్ రెడ్డి , అతని ఎమ్మెల్యేలు అనర్హతను ఎదుర్కోవాల్సిన అంశం మీద ఆయన రెండు ముఖ్యమైన సమస్యలను ప్రస్తావించారు. మొదటగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4) ప్రకారం అనర్హతను నివారించడానికి జగన్, అతని ఎమ్మెల్యేల గైర్హాజరీని క్షమించడానికి సభ నుండి సెలవును మంజూరు చేయవలసి ఉంటుందని చెప్పారు.రెండవది, జగన్, అతని ఎమ్మెల్యేలు సభ నుండి సెలవును దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇక, ముఖ్యంగా శాశ్వత బహిష్కరణ కారణంగా 60 రోజులు పూర్తయిన తర్వాత అనర్హతను ఎదుర్కోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని యనమల తెలపారు.ఈ నేపథ్యంలో జగన్, అతని ఎమ్మెల్యేలు ఎంచుకునే రెండు ఎంపికలలో ఏదన్నది ఇప్పుడు ప్రధానమని యనమల చెప్పారు. ఒకవేళ వారు సభ నుండి సెలవు కోసం దరఖాస్తు చేసుకుంటే, అది సభ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుందన్నారు. అంటే పాలకపక్షం, వైసీపీ ఎమ్మెల్యేల సెలవులు ఆమోదించాలని యనమల తెలిపారు.ఒక వేళ వైసీపీ ఎమ్మెల్యేలు సెలవులు అభ్యర్థించకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4) ప్రకారం వారి అనర్హత కచ్చితంగా ఉంటుందని యనమల చెప్పా రు. ఈ విషయంలో వారు దేనిని ఎంచుకుంటారు అనేది పెద్ద ప్రశ్న? అని యనమల అభిప్రాయపడ్డారు. 1. వైసీపీ ఎమ్మెల్యేలు 60 రోజుల కంటే ముందే సభను సంప్రదించడం, 2. హాజరు కావడం, 3. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190(4) ప్రకారం అనర్హత కు గురికావడం. వాళ్ల దగ్గరున్న ఆప్షన్లని యనమల తెలిపారు.

# శ్రీశైలంలోకి భారీ వరద 6.47 లక్షల క్యూసెక్కుల నీరు చేరిక



**నంద్యాల :** కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్టు లోకి వరద ఉధృతి పెరిగింది. ఏడు సంవత్సరాల తర్వాత కృష్ణా నది లోకి వస్తున్న భారీ వరద చేరుతున్న తరుణంలో.. 10 రేడియల్ క్రస్ట్ గేట్ల ను 23 అడుగుల మేర ఆదివారం పైకి ఎత్తి నాగార్జున సాగర్ కు నీరు విడుదల చేశారు.శ్రీశైలం ప్రాజెక్టులోకి 6,47,179 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ఇందులో స్పీల్ వే నుంచి 5,11,092 క్యూసెక్కుల నీరు, సుంకేసుల జలాశయం నుంచి 1,05,887, క్యూసెక్కుల నీరు హంద్రీ నుంచి 30,200 క్యూసెక్కుల నీరు వచ్చి జలాశయంలోకి చేరుతుంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరుకొంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి సామర్థ్యం215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుత జలాశయంలో 204.3520 టీఎంసీల నీటిని నిల్వ చేశారు.శ్రీశైలం జలాశయం నుంచి ఇరు రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తి కోసం 64,759 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కోసం 29,444 క్యూసెక్కులు, తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కోసం 35,315 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు. గత ఏడేళ్ల కిందట వచ్చిన వరద తీవ్రతతో 23 అడుగుల మేర 10 గేట్ల ఎత్తి కిందకి వదిలారు. 2018 తర్వాత గేట్లను 23 అడుగులకు ఎత్తటం ఇదే తొలిసారి. ఒక గేటు ఎత్తు 55 అడుగులు, వెడల్పు 60 అడుగులు ఉంటుందిసాధారణంగా గేట్లు ఎప్పుడు పది అడుగులు ఎత్తి వీటిని కిందికి విడుదల చేస్తారు. ఈ ఏడాది 23 అడుగులు ఎత్తటంతో జనంలో అలజడి మొదలైంది.ఇప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మొదటిసారిగా శ్రీశైలం నిండటంతో జూన్ 4 వ తేది న గంగమ్మ పూజ చేసి సాగర్ కు నీరు విడుదల చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు గేట్లు ఎత్తటం దించటం ఏడుసార్లు పూర్తి చేశారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం కనువిందు చేస్తోంది.

# వైసీపీ చేసిన పాపాలను మోయాల్సి వస్తుంది మంత్రి ఆనం



**కృష్ణా:** తిరుమల పరకామణి అంశంపై శాసనమండలిలో వివరించామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో (ఆదివారం) ఆయన పర్యటించారు. గ్రామంలోని తోటల శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ముందుగా మంత్రికి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వేద పండితులు, దేవాలయ అధికారులు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన ధర్మం పాటిస్తూ.. ఆలయాలను అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. పూర్తి శాస్త్రోక్తంగా దేవాలయాల్లో భగవంతునికి పూజా కైంకర్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తిరుమలలో పరకామణి విషయంలో శాసనసభ స్పీకర్ సమయం ఇవ్వక పోవటం వలన మాట్లాడలేక పోయామని చెప్పుకొచ్చారు. శాసన మండలిలో పరకామణి విషయంలో వివరణ ఇచ్చామని పేర్కొన్నారు. సందర్భానుసారంగా రాబోవు రోజుల్లో పరకామణి విషయంలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. రాష్ట్రంలో 361 దేవాలయాలకు పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఖాళీగా ఉన్న దేవాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటించే కార్యక్రమం చేపడతామని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, భగవాన్ నామస్మరణతో ప్రతి ఒక్కరు నిత్యం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న అన్నా క్యాంటీన్ల మాదిరి.. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ఉచిత అన్న ప్రసాదం అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో ఆధ్యాత్మిక ప్రాంతాల్లో కూడా విధ్వంసం జరిగిందని మండి పడ్డారు. గత పాలకులు దేవాలయాల్లో చెప్పుకోలేని విధంగా తప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వైసీపీ పాలకులు చేసిన పాపాలను.. తామంతా మోస్తున్నామని వివరించారు. వారి పాపాలను కడిగే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. దేవాలయాల్లో సామాన్యులకు ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన నేపాల్
## వెస్టిండీస్‌పై ఘన విజయం

షార్జా: నేపాల్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. షార్జా వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది. దీంతో ఐసీసీలో టెస్టు హెూదా కలిగిన ఓ జట్టుపై తొలిసారిగా విజయం సాధించింది రికార్డుల్లోకెక్కింది. 3 మ్యాచుల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్టు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు అష్టకష్టాలు పడిన విండీస్ జట్టు.. నేపాల్ బౌలర్లను ఎదుర్కోలేక 129 పరుగుల వద్ద చతికలబడింది. దీంతో 19 పరుగుల తేడాతో కరీబీయన్ జట్టుపై హిమాలయ దేశం విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో లీడ్‌లో నిలిచింది.నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఆల్‌రౌండ్‌తో షోతో అదరగొట్టాడు. 35 బాల్స్‌లో 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచిన పౌడెల్.. 3 ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు. చేజింగ్‌లో నేపాల్‌కు వెస్టిండీస్ ఏ దశలో పోటీ



నివ్వలేకపోయింది. రెండో ఓవర్‌లోనే 5 రన్స్ వద్ద ఓపెనర్ కైల్ మేయర్స్ వికెట్ కోల్పోయిన విండీస్ జట్టు మళ్లీ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ప్రత్యర్థికి మ్యాచ్‌ను సమర్పించుకుంది. కాగా, ఈ విజయాన్ని ఇటీవల జెన్-జెడ్ ఆందోళనల్లో మరణించిన వారికి అంకితమిస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ పౌడేల్ ప్రకటించాడు.

# దాయాదుల మధ్య పోరు అది ఆట మాత్రమే యుద్ధం కాదు

ఆసియాకప్‌లో దాయాదులు భారత్, పాకిస్థాన్ పోరుకు సర్వం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్నది. టోర్నీలో ఇప్పటికే రెండుసార్లు పాక్‌ను మట్టికరిపించిన టీమ్‌ఇండియా మూడోసారి ఓడించాలన్న పట్టుదలతో ఉంది. అయితే భారత్, పాక్ మ్యాచ్‌లో భావోద్వేగాలు రెచ్చగొట్టి తమకు లబ్ధి పొందాలన్న శక్తులు రెండు దేశాల్లో సమాయత్తమవుతున్నాయి. క్రికెట్ మ్యాచ్‌కు మతం, రాజకీయ రంగు పులమటం నిజంగా అత్యంత విషాదం. భారత్, పాక్ పోరాడటం ఇది కొత్త కాదు, ఆఖరి సారి కాదు. మ్యాచ్ గెలిచినప్పుడు కొందరు విపరీత పోకడలు కనబరుస్తున్నారు.అసలు ఇంతటి వివాదాలకు కారణమవుతున్న ఆసియాకప్‌లో భారత్ పోటీపడటం, దానికి బీసీసీఐ అభ్యంతరం చెప్పకపోవడం నిజయంగా ఆశ్చర్యం కల్గిస్తున్నది. బీసీసీఐకి కాసుల పంటకు దేశాన్ని కుదువ పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. అత్యంత సంపన్న బోర్డుగా బీసీసీఐ క్రికెట్‌ను ఎలా శాసిస్తుందో మనం చూస్తున్నదే. కాకపోతే ఇరు దేశాల్లోని కొంత మంది ప్రజలు దీన్ని జీవన్మరణ సమస్య చేయడం దుర్మార్గం. భారత్, పాక్ మధ్య క్రికెట్ వివాదాలు కొత్తవి కావు. పాక్ అనైతికి బౌలింగ్‌కు సమాధానంగా మ్యాచ్‌ను విరమించిన బిషాన్‌సింగ్ బేడీ గతంలో వార్తల్లో నిలిచాడు. అంపైరింగ్‌లో పాకిస్థాన్ వివాదాలు కొత్తవి కావు.ఈ మధ్య భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నప్పటికీ గతంలో పాక్ గొప్ప జట్టు అన్న విషయం మర్చిపోరాదు. హఫీజ్‌ఖాన్, మాజీద్‌ఖాన్, ఇమ్రాన్‌ఖాన్, సర్ఫరాజ్ నవాజ్, జహీర్ అబ్బాస్, మియాందాద్, మదస్సర్ నాజర్, వసీం అక్రమ్, వకార్ యూనిస్, షాహిద్ ఆఫ్రిది, సయిద్ అన్వర్, షోయబ్ అక్తర్, అబ్దుల్ ఖాదిర్, ఇంజామాముల్ హక్, యూసుఫ్ యోహనా వంటి హేమాహేమీలు పాక్‌ను బలమైన జట్టుగా మార్చారు. అయితే భారత్‌కు లాలా




అమర్‌నాథ్, గవాస్కర్, కపిల్‌దేవ్, గుండప్ప విశ్వనాథ్, బేడీ, చంద్రశేఖర్, ప్రసన్న లాంటి వారు పాక్‌తో పోరాడారు. ఐపీఎల్ ఆగమనంతో భారత క్రికెట్ రూపురేఖలు మారిపోయాయి. కోహ్లీ, రోహిత్, సూర్యకుమార్ లాంటి క్రికెటర్ల ఆటతో భారత్ చిరస్మరణీయ విజయాలు సాధించిందిఅంతమాత్రాన పాక్‌పై విజయాన్ని భూతద్దంలో చూడటం సరికాదు. ఇక్కడ భారత ప్రేక్షకులు ఒకటి గుర్తుంచుకోవాలి. బెన్సన్ హెడ్జెస్ వరల్డ్‌కప్ తర్వాత దశాబ్దం పాటు పాక్ చేతిలో ప్రతీసారి ఓటమిపాలయ్యాం. షార్జాలో మియాందాద్ ఆఖరి బంతికి సిక్స్ కొట్టి పాక్‌ను గెలిపించడం ఎవరం మర్చిపోం. ఆ తర్వాత కెనడాలో జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో తొలిసారి దేబశిష్ మహంతి సూపర్ బౌలింగ్‌తో పాక్‌ను ఓడించాం. కానీ సిరీస్‌ను పాక్ 3-2తో కైవసం చేసుకుంది. ఆ తర్వాత 1996 వరల్డ్‌కప్‌లో పాక్‌పై జడేజా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన అభిమానుల మదిల ఇప్పటికీ మెదలుతూనే ఉంటుంది.పాకిస్థాన్‌లో లంక జట్టుపై ఉగ్రదాడి తర్వాత ఏ జట్టు అక్కడ ఆడేందుకు ముందుకు రాలేదు. 1992 ప్రపంచకప్ తర్వాత పాక్ మళ్లీ గెలువలేదు. ఇతర క్రీడల్లో భారత్‌పై పాక్ గెలుస్తున్నా..క్రికెట్‌లో మాత్రం కొందరు యాంకర్లు యుద్ధన్మోదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మధ్య మైదానంలో రవూఫ్, ఫర్హాన్ రెచ్చగొట్టే విన్యాసాలు ఈ క్రీడకు మచ్చ తెచ్చాయి. భావోద్వేగాలు గురయ్యేది ప్రేక్షకులు తప్పు..నిజమైన ప్లేయర్లకు రాగద్వేషాలు ఉండవు. గతంలో కత్తులు దూసుకున్న ఇమ్రాన్‌ఖాన్, మియాందాద్, జహీర్ అబ్బాస్, ఇంజామాముల్ హక్, గవాస్కర్, సిద్ధు, కపిల్‌దేవ్, గంగూలీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.గతంలో ఒకసారి పాక్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన బాల్‌థాక్రె%౯ా%మియాందాద్‌ను తన ఇంటికి ఆహ్వానించాడంటే ఆ అభిమాని ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఎన్నో దేశాలు యుద్ధాల్లో తలపడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని క్రీడల్లో విజయం సాధించాలనుకోవడం పొరపాటు. ఏ జట్టు మంచి ఆటను ప్రదర్శిస్తే ఆ రోజు విజయం వారిని వరిస్తుంది. ఆదివారం మ్యాచ్‌లో ఎవరు గెలిచినా, ఓడినా క్రీడాస్ఫూర్తితో అంగీకరించాలి. అనవసర భావోద్వేగాలు రెచ్చగొట్టవద్దు. క్రికెట్ ఇప్పుడు జెంటిల్మన్ గేమ్ కాదు..ఇప్పుడు మరయంత్రం. మ్యాచ్‌లో అనవసర విషయాలు చొప్పించి, ఉద్రిక్తలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారు. వారి నుంచి దూరంగా కేవలం క్రికెట్‌ను ఆస్వాదిస్తూ ఎవరు గెలిచినా ఆటకు జై కొట్టాలి. ఇది ఆట మాత్రమే, యుద్ధం కాదు.

# 11 పరుగులే దూరం..రోహిత్, కోహ్లీ, రిజ్వాన్ రికార్డులను బద్దలు కొట్టే దిశగా అభిషేక్ శర్మ

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో దాయాది దేశం పాకిస్థాన్‌తో తలపడటానికి టీమిండియా సిద్ధమవుతుంది. యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ పలు రికార్డులను బద్దలు కొట్టే అంచున నిలిచాడు. టీ20%×% క్రికెట్ దిగ్గజాలైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, మహ్మద్ రిజ్వాన్ వంటి ఆటగాళ్ల రికార్డులను అధిగమించే అవకాశం అతనికి దక్కింది. టోర్నమెంట్‌కు ముందు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్‌తో కలిసి అద్భుతమైన ప్రదర్శనలతో అభిషేక్ శర్మపై చాలా అంచనాలు ఉండేవి.ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో అభిషేక్ శర్మ 51.50 సగటుతో, 204.63 స్ట్రైక్ రేట్‌తో 309 పరుగులు సాధించి టాప్ రన్-గేటర్‌గా నిలిచాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అన్నీ సూపర్ ఫోర్ దశలో వరుసగా వచ్చాయి. అతని అత్యుత్తమ స్కోరు 75 పరుగులు.అభిషేక్ శర్మ ఇప్పుడు ఒక మల్టీ-నేషన్ టీ20%×% టోర్నమెంట్‌లో ఒక భారతీయుడు చేసిన అత్యధిక పరుగుల రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 11 పరుగుల దూరంలో ఉన్నాడు. 2014 టీ20 ప్రపంచ కప్‌లో విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్నాడు. ఆ టోర్నమెంట్‌లో కోహ్లీ ఆరు ఇన్నింగ్స్‌లలో



నాలుగు హాఫ్ సెంచరీలతో 106.33 సగటుతో 319 పరుగులు సాధించాడు. ఈ రికార్డును అధిగమించడానికి అభిషేక్‌కు కేవలం 11 పరుగులు మాత్రమే అవసరం.అంతేకాకుండా, ఒక టెస్ట్ ఆడే దేశం నుండి టీ20%×% టోర్నమెంట్ లేదా సిరీస్‌లో ఒక బ్యాటర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ రికార్డును కూడా అధిగమించడానికి అభిషేక్ శర్మ కేవలం 23 పరుగుల దూరంలో ఉన్నాడు. 2023లో వెస్టిండీస్ పర్యటన సందర్భంగా, సాల్ట్ ఐదు టీ20%×% మ్యాచ్‌లలో రెండు సెంచరీలు, 119 అత్యుత్తమ స్కోరుతో 82.75 సగటుతో, 185.95 స్ట్రైక్ రేట్‌తో 331 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ %ఐ%20లలో అత్యధిక వరుసగా 30ం స్కోర్ల విషయంలో రోహిత్ శర్మ (నవంబర్ 2021 నుండి ఫిబ్రవరి 2022 వరకు), మహ్మద్ రిజ్వాన్ (ఏప్రిల్ నుండి అక్టోబర్ 2021 వరకు)తో సమానంగా ఉన్నాడు. అతను మొత్తం ఏడు సార్లు 30కి పైగా స్కోర్లు చేశాడు. మరోసారి 30కి పైగా స్కోరు చేస్తే ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లను అధిగమించి అగ్రస్థానంలో నిలుస్తాడు.ఈ సంవత్సరం టీ20%×%లలో అభిషేక్ దూకుడు ప్రదర్శించాడు. 11 మ్యాచ్‌లలో 53.45 సగటుతో, 211.51 స్ట్రైక్ రేట్‌తో 588 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని మొత్తం టీ20%×% గణాంకాలు 23 మ్యాచ్‌లలో 22 ఇన్నింగ్స్‌లలో 38.36 సగటుతో, 197.65 స్ట్రైక్ రేట్‌తో 844 పరుగులు ఉన్నాయి. ఇందులో రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 135.

# 5 రోజుల్లో రూ.16 లక్షల కోట్ల నష్టం

స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగుతున్నాయి. ఈ కాలంలో భారత స్టాక్ మార్కెట్ తీవ్ర క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణత చాలా తీవ్రంగా ఉండటంతో పెట్టుబడిదారులు కేవలం ఐదు రోజుల్లోనే రూ.16 లక్షల కోట్లు కోల్పోయారు. శుక్రవారం ఒక్క రోజే సుమారు రూ.7 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. శుక్రవారం సెన్సెక్స్ 733.22 పాయింట్లు లేదా 0.90% పడిపోయి 80,426.46 వద్ద ముగిసింది. దీనితో గత వారంలో దాదాపు 2,587 పాయింట్ల క్షీణతను నమోదు చేసింది. ఇంతలో నిఫ్టీ 50 కూడా 236.15 పాయింట్లు లేదా 0.95% పడిపోయి 24,654.70 వద్ద ముగిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ %ఎ-1దీ% వీసాల కోసం ఫీజులను పెంచాలని తీసుకున్న నిర్ణయం కారణంగా ఐటీ స్టాక్‌లు ఒత్తిడిలో ఉన్నాయి. దీని కారణంగా ఐటీ స్టాక్‌లు అత్యధికంగా క్షీణించాయి. దీని కారణంగా శుక్రవారం నిఫ్టీ ఐటీ అత్యధికంగా నష్టపోయింది. టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్, ఇన్ఫోసిస్ వంటి భారతీయ ఐటీ కంపెనీల షేర్లు శుక్రవారం వరుసగా ఆరో సెషన్‌లో క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 8% తగ్గింది. టీసీఎస్ అతిపెద్ద నష్టాన్ని చవిచూసింది. టీసీఎస్ 52 వారాల కనిష్ట స్థాయికి పడిపోయింది. అలాగే ఈ వారం మార్చి 2020 తర్వాత టీసీఎస్‌కు అత్యంత దారుణంగా ఉంది. ఐటీ స్టాక్‌లలో ఆరు రోజుల క్షీణత మార్కెట్ క్యాప్‌లో రూ.2 లక్షల కోట్లకు పైగా నష్టాన్ని కలిగించింది.బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతులపై అక్టోబర్ 1 నుండి 100% సుంకాన్ని ట్రంప్ ప్రకటించారు. దీని తరువాత సన్ ఫార్మా, లుపిన్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, సిప్లాతో సహా అనేక భారతీయ ఔషధ కంపెనీల షేర్లు శుక్రవారం 10% వరకు తగ్గాయి. ఈ సుంకాలు ఈ కంపెనీల పోర్ట్‌ఫోలియోలలో గణనీయమైన



భాగాన్ని కలిగి ఉన్న జనరిక్ ఔషధాలను కూడా కవర్ చేస్తాయనే భయాలు కూడా ఉన్నాయి. వోకార్డ్, కాప్లిన్ పాయింట్ వంటి చిన్న ఔషధ కంపెనీల షేర్లు 10% వరకు పడిపోయాయి. సన్ ఫార్మా షేర్లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్ క్షీణతకు విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు జరపడం కూడా ఒక ప్రధాన కారణం. శుక్రవారం విదేశీ పెట్టుబడిదారులు రూ.16,057.38 కోట్ల విలువైన దేశీయ వాటాలను విక్రయించారు. అదే సమయంలో భారతీయ పెట్టుబడిదారులు కూడా రూ.11,464.79 కోట్ల విలువైన వాటాలను విక్రయించారు.గత వారం ఇండెక్స్ 1,000 పాయింట్ల లాభానికి నిఫ్టీ బ్యాంక్ అతిపెద్ద సహకారి. అయితే నిఫ్టీ బ్యాంక్‌కు బ్యాంకింగ్ ఇండెక్స్ నుండి తక్కువ మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 55,700 స్థాయినిపైకి నిలబెట్టడంలో విఫలమవడమే కాకుండా 55,000 మార్క్, కీలకమైన 54,500 సపోర్ట్ జోన్ కంటే దిగువకు పడిపోయి నిఫ్టీపై ఒత్తిడిని పెంచింది.సోమవారం నుండి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించడం కూడా స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు 88కి బలహీనపడింది.వచ్చే వారం మార్కెట్‌కు కీలకం. రెండవ త్రైమాసిక వ్యాపార అప్‌డేట్‌లు వచ్చే వారంలో రావడం ప్రారంభమవుతుంది. అక్టోబర్ 1 నుండి ఆటో రంగ అమ్మకాల డేటా కూడా విడుదల అవుతుంది. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ కూడా వచ్చే వారం సమావేశం కానుంది. ఇక్కడ రెపో రేటుపై అప్‌డేట్‌ను ఆశించవచ్చు. అక్టోబర్ 9న %ఇజూ% త్రైమాసిక ఫలితాల ప్రకటనతో త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభమవుతుంది. గురువారం సెలవు దినం కావడంతో తదుపరి వారం కూడా తక్కువగా ఉంటుంది.

# ముత్తూట్ ఫిన్‌కార్ప్‌పై ఆర్బీఐ భారీ జరిమానా.

నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2.7 లక్షల జరిమానా విధించింది. అంతర్గత అంబుడ్స్‌మన్‌కు సంబంధించిన నియంత్రణ ఆదేశాలను కంపెనీ పాటించనందుకు కేంద్ర బ్యాంకు ఈ చర్య తీసుకుంది. మార్చి 31, 2024 నాటికి కంపెనీ ఆర్థిక స్థితి ఆధారంగా ఈ జరిమానా విధించినట్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.షోకాజ్ నోటీసు కూడా జారీ:తనిఖీ సమయంలో కంపెనీ అనేక కీలక నియంత్రణ నిబంధనలను పాటించడం లేదని ఆర్బీఐ తెలిపింది. తదనంతరం ఉల్లంఘనలకు జరిమానా ఎందుకు విధించకూడదో అడుగుతూ కంపెనీకి షో-కాజ్ నోటీసు జారీ చేసింది. ముత్తూట్ ఫిన్‌కార్ప్ తన కేసును లిఖితపూర్వకంగా, వ్యక్తిగత విచారణలో సమర్పించింది. అయితే కంపెనీ లోపాలు తీవ్రమైనవిగా ఆర్బీఐ గుర్తించింది. అలాగే జరిమానా విధించాలని ఆదేశించింది.పోస్టాఫీసులో అద్భుతమైన రాబడి అందించే 5 బెస్ట్ స్కీమ్స్ ఇవే.ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో లోపాలు:కంపెనీ అంతర్గత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా పాక్షికంగా లేదా పూర్తిగా తిరస్కరించిన ఫిర్యాదులను అంతర్గత అంబుడ్స్‌మన్‌కు స్వయంచాలకంగా చేరవేసే వ్యవస్థను ముత్తూట్ ఫిన్‌కార్ప్ ఏర్పాటు చేయలేదని ఆర్బీఐ తన ఉత్తర్వులో పేర్కొంది. నిబంధనల ప్రకారం.. కస్టమర్లకు న్యాయమైన విచారణ జరిగేలా చూసుకోవడానికి అటువంటి ఫిర్యాదులను స్వయంచాలకంగా తదుపరి స్థాయికి చేరవేయాలి. ఈ మినహాయింపు




కంపెనీ అంతర్గత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో తీవ్రమైన లోపాన్ని ప్రతిబింబిస్తుంది. లావాదేవీలపై ప్రభావం లేదు:ఈ జరిమానా పూర్తిగా నియంత్రణ సమ్మతి లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. కంపెనీ తన కస్టమర్లతో కుదుర్చుకున్న ఏవైనా లావాదేవీలు, ఒప్పందాలు లేదా ఒప్పందాల చెల్లుబాటును ఇది ప్రభావితం చేయదు. దీని అర్థం కస్టమర్లు చేసుకున్న లావాదేవీలు సురక్షితంగా ఉంటాయి.ఈ జరిమానాతో పాటు బయటపడితే కంపెనీపై మరిన్ని నియంత్రణ చర్యలు తీసుకోవచ్చని కూడా సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. ఈ నిర్ణయం ఆర్థిక సంస్థల పర్యవేక్షణ, నియంత్రణ కఠినతను ప్రతిబింబిస్తుంది. ఇది ఆర్థిక సంస్థల పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి పెద్ద సందేశం: జరిమానా ముఖ్యమైనది కాకపోయినా దాని సందేశం ముఖ్యమైనది. ఈ సంఘటన రంగానికి కస్టమర్ ఫిర్యాదు పరిష్కార ప్రక్రియ ఎలలో పారదర్శకత, కఠినత అవసరమని గుర్తు చేస్తుంది. నిబంధనలకు అనుగుణంగా ఆర్థిక సంస్థలను అప్రమత్తం చేయడానికి కాలాను గుణంగా ఇటువంటి చర్య తీసుకుంటుంది.

# టారిఫ్‌తో వృద్ధికి ముప్పే

: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే హెచ్చరించింది.పెట్టుబడులపై కూడా.దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా




నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం.అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో వెల్లడింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది.వడ్డీ కోతలు రెండుసార్లుప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వుబ్యాంక్ రెండు సార్లు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని తెలిపింది. అమెరికా ఫెడరల్ రిజర్వు క్రమంగా వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ప్రభావాన్ని తట్టుకోవడానికి ఆర్బీఐ కూడా వచ్చే సమీక్షల్లో పావు శాతం చొప్పున రేట్లను రెండు సార్లు తగ్గిస్తుందని ఆశిస్తున్నట్టు వెల్లడించింది. ఆ తర్వాతి రేట్లను ముట్టుకోకపోవచ్చని తెలిపింది.

# కాకరేపిన కోమలి ప్రసాద్



కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ౌ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ౌ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ౌ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.హిట్ 2లో పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు హిట్ 3లోనూ పోలీస్ ఆఫీసర్ గా అదరగొట్టేసింది. ఈ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మకు మరింత క్రేజ్ వచ్చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కోమలీ ప్రసాద్.. తన గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ.హిట్ 2లో పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు హిట్ 3లోనూ పోలీస్ ఆఫీసర్ గా అదరగొట్టేసింది. ఈ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మకు మరింత క్రేజ్ వచ్చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కోమలీ ప్రసాద్.. తన గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ."నేను డెంటిస్ట్ ను.. డాక్టర్ చదువు పూర్తి చేసి డెంటిస్ట్ గా పనిచేశాను. సినిమాల్లోకి వస్తానంటే నాన్న ఒప్పుకోలేదు. డాక్టర్ సర్టిఫికెట్ ఉన్నాకే ఏదైనా చేయమన్నారు. చేతిలో డిగ్రీ ఉంటే సేఫ్గా ఉంటుంది అని చెప్పారు. అందుకే ఇండస్ట్రీలోకి లేట్ గా వచ్చాను. న్యూయార్క్ వెళ్లి మాస్టర్స్ చేద్దాం అనుకున్నాను. అప్పుడే నేను సీత దేవి సినిమా ఛాన్స్ వచ్చింది."నేను డెంటిస్ట్ ను.. డాక్టర్ చదువు పూర్తి చేసి డెంటిస్ట్ గా పనిచేశాను. సినిమాల్లోకి వస్తానంటే నాన్న ఒప్పుకోలేదు. డాక్టర్ సర్టిఫికెట్ ఉన్నాకే ఏదైనా చేయమన్నారు. చేతిలో డిగ్రీ ఉంటే సేఫ్గా ఉంటుంది అని చెప్పారు. అందుకే ఇండస్ట్రీలోకి లేట్ గా వచ్చాను. న్యూయార్క్ వెళ్లి మాస్టర్స్ చేద్దాం అనుకున్నాను. అప్పుడే నేను సీత దేవి సినిమా ఛాన్స్ వచ్చింది.నా సెకండ్ సినిమా డైరెక్టర్ అందులో హీరో. నటించమని అడగడంతో నా మాస్టర్స్ అప్లికేషన్ చింపేసి సినిమాల్లోకి వచ్చాను" అంటూ చెప్పుకొచ్చింది. కోమలీ ప్రసాద్ క్యాసికల్ డ్యానర్. తెలుగులో నెపోలియన్, హిట్, టచ్ మీ నాట్, లూజర్ వంటి చిత్రాల్లో నటించింది.నా సెకండ్ సినిమా డైరెక్టర్ అందులో హీరో. నటించమని అడగడంతో నా మాస్టర్స్ అప్లికేషన్ చింపేసి సినిమాల్లోకి వచ్చాను" అంటూ చెప్పుకొచ్చింది. కోమలీ ప్రసాద్ క్యాసికల్ డ్యానర్. తెలుగులో నెపోలియన్, హిట్, టచ్ మీ నాట్, లూజర్ వంటి చిత్రాల్లో నటించింది.ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

# టాలీవుడ్‌లో లెనిన్ హవా మొదలైంది



అక్కినేని యంగ్ హీరో అఖిల్ ఇప్పుడు తన కెరీర్‌లో మంచి హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. "ఏజెంట్" మూవీ ఫెయిల్యూర్ తర్వాత పెద్ద సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్న అఖిల్, ఇప్పుడు "లెనిన్" పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా నవంబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తవగా, మిగిలిన భాగాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలవనున్నాయి. త్వరలోనే ఆఫిషియల్ రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ రాబోతుందని టాక్. అంతేకాదు, ప్రమోషన్స్ కూడా అదే సమయంలో మొదలు పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు."లెనిన్" నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ వీడియోకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రగ్గ్డ్ లుక్‌లో అఖిల్ కనిపించిన విధానం ఫ్యాన్స్‌ని ఆశ్చర్యపరిచింది. మైథాలజీ టచ్‌తో రూపొందించిన గ్లింప్స్ వీడియో.. సినిమాపై బజ్ పెంచింది. ఈ సినిమాకు "వినరో భాగ్యం విష్ణు కథ" ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అన్నపూర్ణ స్టూడియోస్ భాగస్వామిగా ఉంది. మ్యూజిక్ డైరెక్టర్‌గా తమన్ సాహిత్యం, సంగీతం అందిస్తున్నారు.మొదట అఖిల్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా అనౌన్స్ చేసినప్పటికీ, డేట్స్ సమస్యల కారణంగా ఆమె స్థానంలో భాగశ్రీ బోర్సేను తీసుకున్నారు. ఇప్పటికే శ్రీలీలతో తెరకెక్కించిన కొన్ని సన్నివేశాలను భాగశ్రీతో తిరిగి షూట్ చేయాల్సి రావడం వల్ల కొంత డబుల్ వర్క్ అయినా, మూవీ ప్రొగ్రెస్ లో ఎలాంటి ఆలస్యం లేకుండా ముందుకు సాగుతోంది. అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌పై ఫోకస్ పెట్టారు. "లెనిన్" సినిమాని పూర్తి చేసే పనిలో పడ్డారు. ఈ ప్రాజెక్ట్‌తో అఖిల్ తన కెరీర్‌ను మళ్లీ పట్టాలెక్కించగలరా అన్నది సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. మొత్తానికి, "లెనిన్" మూవీ అఖిల్ కెరీర్‌లో కీలకంగా మారనుంది. సినిమా రిలీజ్ తేదీ నవంబర్ 17గా ఫిక్స్ కావడంతో, అక్కినేని అభిమానులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరి ఈ సారి అఖిల్ బ్లాక్‌బస్టర్ కొడతాడో లేదో చూడాలి.

# సుమన్ శెట్టితో గొడవ దెబ్బకు ఓటింగ్‌లో ఫసక్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 రసవత్తరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే మూడో వారం ఎండింగ్ కు చేరుకుంది. మొత్తం 15 మంది హౌస్ లోకి అడుగు పెడితే ఇద్దరూ ఎలిమినేట్ అయ్యారు. గత రెండు వారాల్లో శ్రష్టి వర్మ, మనీష్ ఎలిమినేట్ అయ్యారు. మూడో వారం మాత్రం డబుల్ ఎలిమినేషన్ ఉండనుందని ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో వైల్డ్ కార్డ్ అంటూ మరో కామనర్ దివ్య నిఖితని హౌసులోకి తీసుకొచ్చారు. ఈమె బదులుగా ఎవరిని హౌస్ నుంచి బయటకు పంపాలని హౌస్ మేట్స్ ను అడిగాడు బిగ్ బాస్. దీనికి అందరూ సంజనా పేరు చెప్పారు. దీంతో ఆమెను శనివారం ఎపిసోడ్‌లోనే బిగ్ బాస్ స్టేజీపై తీసుకొచ్చేశారు. అయితే సంజనాను నిజంగానే ఎలిమినేట్ చేసేస్తారా? లేదా సీక్రెట్ రూంలోకి పంపిస్తారా అన్నది ఆదివారం ఎపిసోడ్ లో తేలనుంది. మరోవైపు ఈ వారం నామినేషన్లలో పవన్ కల్యాణ్, హరీశ్, ప్రియ, ఫ్లోరా సైనీ, రాము రాథోడ్, రీతూ చౌదరి ఉండగా ఉన్నారు. వీరికి ఆన్ లైన్ ఓటింగ్ కూడా జరిగింది. శుక్రవారం రాత్రిలో ఓటింగ్ లైన్స్ కూడా క్లోజ్ అయ్యాయి.ఆన్ లైన్ ఓటింగ్ పరంగా ప్రస్తుతం రాము రాథోడ్ టాప్ లో ఉన్నట్లు తెలుస్తోంది. గత రెండు వారాలు త్రుటిలో ఎలిమినేషన్ తప్పించుకున్న ఫ్లోరా షైనీ ఇప్పుడు ఏకంగా రెండో స్థానంలో ఉండడం గమనార్హం. ఇక కాంట్రవర్సీ క్వీన్ రీతూ చౌదరి మూడో స్థానంలో ఉండగా మాస్క్ మ్యాన్ హరీశ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఐదు, ఆరు స్థానాల్లో పవన్ కల్యాణ్, ప్రియ ఉన్నారు. అంటే ప్రస్తుతం కల్యాణ్, ప్రియ డేంజర్ జోన్ లో ఉన్నారన్న మాట. మరీ ముఖ్యంగా ప్రియ ఈ వీక్ లో బయటకు వెళ్లనుందని తెలుస్తోంది. ఈ సీజన్ ప్రారంభంలో కామనర్ కోటాలో అడుగు పెట్టిన ప్రియ ఆడియెన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. అయితే అనవసరంగా సెలబ్రిటీలతో గొడవకు దిగడం, యాటిట్యూడ్ చూపిస్తూ అనవరసరంగా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ తెచ్చుకుంది. ఇక గతవారం సుమన్ శెట్టితో గొడవ ప్రియకు మరింత మైనస్ గా మారింది. అది ఓటింగ్ ప్రతికూల ప్రభావం చూపించింది.

# ముఖ్యమంత్రితో కలిసి ఢిల్లీలో బతుకమ్మ ఆడిన ఉపాసన



తెలంగాణ రాష్ట్రానికి చెందిన గొప్ప సాంస్కృతిక పండుగ బతుకమ్మ ఉత్సవాలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలోనూ అట్టహాసంగా జరిగాయి. ఢిల్లీలోని ఒక ప్రముఖ కాలేజీలో తెలుగు విద్యార్థుల ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మెగా హీరో రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బతుకమ్మను నెత్తిపై ఎత్తుకుని విద్యార్థులతో కలిసి పాటలు పాడుతూ సీఎం రేఖా గుప్తా, ఉపాసన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను రేఖా గుప్తా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు."ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు. ఇది మాతృత్వానికి, జీవానికి, ప్రకృతికి గల గౌరవానికి ప్రతీక. తెలంగాణ మహిళలు తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ సంప్రదాయం, భారతదేశ సాంస్కృతిక ఐక్యతకు చిహ్నం. ఢిల్లీలోని తెలుగు విద్యార్థులు ఇలా నిర్వహించటం అభినందనీయం. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేస్తుంది." అని పేర్కొన్నారు. రేఖా గుప్తా ట్వీట్‌ను ఉపాసన కొణిదెల రీట్వీట్ చేస్తూ, "తెలంగాణ సంస్కృతిని గౌరవిస్తూ, మాతో కలిసి బతుకమ్మ జరుపుకున్నందుకు ఢిల్లీ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు," అంటూ స్పందించారు. ఉపాసన హాజరు కావడం ఈ వేడుకకు మరింత ప్రజ్ఞను తీసుకొచ్చిందని అక్కడి తెలుగు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రస్తుతం రేఖా గుప్తా, ఉపాసన పాల్గొన్న బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పూలతో తయారుచేసిన బతుకమ్మలు, సంప్రదాయ తెలంగాణ దుస్తులలో విద్యార్థులు, అతిథులు ఇవన్నీ ఢిల్లీలో ఒక చిన్న తెలంగాణను గుర్తు చేసాయి. తెలంగాణ సాంస్కృతిక సంపదను దేశ రాజధానిలో కూడా ఇలా ఘనంగా నిర్వహించడం అనేది సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. బతుకమ్మ వేడుకల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి, ప్రముఖులు పాల్గొనడం, యువతతో కలిసి సంబరాల్లో మునిగితేలడం మన సంప్రదాయాల విలువను దేశవ్యాప్తంగా చాటింది

# చిన్న గ్యాప్ ఇచ్చింది

ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆపర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆపర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆపర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. గోల్డెన్ బ్యూటీగా ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకుంది సంయుక్తా మీనన్.. అయినా టాలీవుడ్ మాత్రం పట్టించుకోలేదు. దీంతో సంవత్సరంపాటు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ ఇప్పుడు ఆమె చేతిలో ఏకంగా 8 సినిమాలు ఉన్నాయి.గోల్డెన్ బ్యూటీగా ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకుంది సంయుక్తా మీనన్.. అయినా టాలీవుడ్ మాత్రం పట్టించుకోలేదు. దీంతో సంవత్సరంపాటు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ ఇప్పుడు ఆమె చేతిలో ఏకంగా 8 సినిమాలు ఉన్నాయి.2016 నుంచి మలయాళంలో పలు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పవన్ కళ్యాణ్, రానా కలిసి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు



పరిచయమైంది. ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస హిట్స్ అందుకుంది. ఇప్పటివరకు ఆమె నటించిన చిత్రాలన్ని బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి.2016 నుంచి మలయాళంలో పలు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పవన్ కళ్యాణ్, రానా కలిసి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస హిట్స్ అందుకుంది. ఇప్పటివరకు ఆమె నటించిన చిత్రాలన్ని బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి.దీంతో ఈ అమ్మడిని గోల్డెన్ బ్యూటీ అన్నారు. కానీ వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ మాత్రం రాలేదు. 2023లో ఆమె హీరోయిన్ గా చేసిన డెవిల్ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత మరో సినిమా అనౌన్స్ చేయలేదు.దీంతో ఈ అమ్మడిని గోల్డెన్ బ్యూటీ అన్నారు. కానీ వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ మాత్రం రాలేదు. 2023లో ఆమె హీరోయిన్ గా చేసిన డెవిల్ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత మరో సినిమా అనౌన్స్ చేయలేదు.చాలా కాలంగా మరో సినిమా చేయకుండా సైలెంట్ అయిన ఈ బ్యూటీ ఇప్పుడు 8 సినిమాల్లో నటిస్తుంది. బాలకృష్ణతో అఖండ 2, పూరీ, విజయ్ సేతుపతి కాంబో, శర్వానంద్ జోడిగా నారీ నారీ నడుమ మురారీ, బెల్లంకొండ శ్రీనివాస్ తో హైందవ, నిఖిల్ జోడిగా స్వయంభు, లారెన్స్ బెంజ్, హిందీలో మహారాణి చిత్రాల్లో నటిస్తుంది. చాలా కాలంగా మరో సినిమా చేయకుండా సైలెంట్ అయిన ఈ బ్యూటీ ఇప్పుడు 8 సినిమాల్లో నటిస్తుంది. బాలకృష్ణతో అఖండ 2, పూరీ, విజయ్ సేతుపతి కాంబో, శర్వానంద్ జోడిగా నారీ నారీ నడుమ మురారీ, బెల్లంకొండ శ్రీనివాస్ తో హైందవ, నిఖిల్ జోడిగా స్వయంభు, లారెన్స్ బెంజ్, హిందీలో మహారాణి చిత్రాల్లో నటిస్తుంది.

# ప్రభాస్ అభిమానుల ఎదురు చూపులకి తెర పడింది




హారర్ కామెడీ మిశ్రమంగా తెరకెక్కుతున్న రిబెల్ స్టార్ ప్రభాస్ సినిమా 'ది రాజా సాబ్' ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పుతోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వింటేజ్ ప్రభాస్ కామెడీ టైమింగ్, డార్లింగ్ ప్రభాస్ స్టైల్ ప్రేక్షకులకి పిచ్చెక్కిస్తుందని దర్శకుడు ఇప్పటికే హింట్ ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్‌లతో మంచి బజ్ క్రియేట్ అయిన ఈ సినిమాకు ట్రైలర్ విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించిన సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' ట్రైలర్‌ను సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నారు.ఇది కేవలం డిజిటల్ రిలీజ్ మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎంపిక చేసిన థియేటర్లలో స్పెషల్ స్క్రీనింగ్ కూడా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న నేపథ్యంలో ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేయనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ మరో హైలైట్ ఏమిటంటే%ౌ% అక్టోబర్ 2న థియేటర్లలో విడుదల అవుతున్న 'కాంతార: ఏ లెజెండ్' సినిమాతో పాటు స్క్రీనింగ్ చేయనున్నారు. రిషబ్ శెట్టి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా సినిమాతో 'ది రాజా సాబ్' ట్రైలర్ థియేటర్లో ప్రేక్షకులను అలరించనుంది.ఇక ప్రభాస్ పుట్టినరోజు (అక్టోబర్ 23) ను పురస్కరించుకుని, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేయడానికి కూడా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ఇప్పటికే ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనుండగా, ప్రభాస్ శీను, సప్తగిరి, వీటీవీ గణేష్ వంటి హాస్య నటులు సినిమాకు మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించనున్నారు. చిత్రానికి మ్యూజిక్ ఎస్.ఎస్. తమన్ అందిస్తున్నారు. మొత్తం మీద డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న 'ది రాజా సాబ్' ట్రైలర్ విడుదలపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**